ప్రజాశక్తి
శుక్రవారం 5 సెప్టెంబర్ 2025

నేడు స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాల నామినేషన్‌కు చివరి గడువు

ప్రజాశక్తి - పార్వతీపురం

స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు 2025లో భాగంగా స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాల నామినేషన్‌ను సెప్టెంబర్ 5 (శుక్రవారం)లోగా సమర్పించాలని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు 2025ను ప్రకటించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛత ఎన్‌జిఒల విభాగంలో దరఖాస్తులు సమర్పించేందుకు సెప్టెంబర్ 5 గడువుగా విధించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 5 సాయంత్రం 5 గంటల నాటికి దరఖాస్తుతో పాటు ఒక పేజీలో తాము చేసిన సేవా కార్యక్రమాలపై వివరాలతోను, ఫోటోలు, ఇతర పూర్తి ఆధారాలతో aopvp.manyam@gmail.com మెయిల్‌కు, 8074700468 ఫోన్ నెంబరుకు వాట్సాప్ పంపించాలన్నారు. స్వచ్ఛతను మూడో పార్టీ వచ్చి పరిశీలించనున్నట్లు చెప్పారు.

మన్యం జిల్లాకు వైద్య కళాశాల

- పబ్లిక్, ప్రయివేటు భాగస్వామ్యంతో ఏర్పాటు
- తొలి విడత లోనా? మలి విడతలోనా?

ప్రజాశక్తి - పార్వతీపురం

జిల్లాకు వైద్య కళాశాల మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పది జిల్లాల్లో వైద్య కళాశాల మంజూరు చేయాలని ఆమోదం తెలిపింది. పబ్లిక్, ప్రయివేటు భాగస్వామ్యంతో ఈ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. అయితే ఈ కళాశాలలను రెండు విడతలుగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మొదటి విడతలో నాలుగు, రెండో విడతలో ఆరు కళాశాలలు ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. అయితే గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైద్య కళాశాల మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు కళాశాలకు అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. అయితే టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే ఎంత శాతం ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో కళాశాల ఏర్పాటు చేస్తారనేది ప్రశ్నార్ధకంగా ఉంది. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లాలో పిపిపి పద్ధతిలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఏ మేరకు ప్రయోజనం వుంటుందనేది ప్రశ్నార్ధకమే. గత ఏడాది కాలంగా జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి అయితే మెడికల్ కళాశాల ఏర్పాటైతే గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు అత్యవసర వైద్యం కోసం విజయనగరం, విశాఖ ప్రాంతాలకు వెళ్తున్నారు. మెడికల్‌కళాశాల ఏర్పాటుతో వైద్యనిపుణులు వచ్చే అవకాశముంది.

6న గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై అవగాహన

ప్రజాశక్తి-పార్వతీపురం

ఈనెల 6న గరుగుబిల్లిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో మంచి స్పర్శ, చెడు స్పర్శ (గుడ్ టచ్ - బ్యాడ్ టచ్) పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రెండో అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సెల్ అధ్యక్షులు ఎస్.దామోదరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించేందుకు ముఖ్యమైన విషయాలు, సూచనలు సూచించడం జరుగుతుందన్నారు. పిల్లలకు శరీరానికి సంబంధించిన సరైన పేర్లను ఉపయోగించడం, వారికి సురక్షితమైన స్పర్శ ఏది, సురక్షితం కాని స్పర్శ ఏది అనే దానిపై స్పష్టమైన అవగాహన కల్పిస్తామని తెలిపారు.

గిరిజన సంక్షేమ ఇంజినీర్లలో గుబులు

- ఎసిబి ట్రాప్‌తో కదులుతున్న అవినీతి డొంక
- అభివృద్ధి పనులపై విచారణ
- చీఫ్ ఇంజనీర్ అనుచరులపై గురి

ప్రజాశక్తి - పార్వతీపురం

ఐటిడిఎల పరిధిలో గల గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ అధికారుల్లో గుబులు రేగుతోంది. కొద్దిరోజుల క్రితం గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖకు బాస్ అయిన చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ ఎసిబి ట్రాప్‌కు గురవ్వడంతో కింద స్థాయి అధికారుల్లో వణుకు మొదలైంది. ఉన్నతాధికారి అండదండలు పుష్కలంగా ఉన్నాయనే దీమాతో కింద స్థాయి ఇఇలు, డిఇలు, ఎఇలు ఇష్టారాజ్యంగా బిల్లులు మంజూరు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తీగలాగితే డొంక కదిలిన చందంగా బిగ్ బాస్ అవినీతి అధికారుల వలలో చిక్కడంతో ఆయన మాటే శాసనంగా భావించి పనులు చేయించిన అధికారులు భయాందోళనకు గురవుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎసిబి రాష్ట్ర అధికారులు రాష్ట్రంలోని అన్ని ఐటిడిఎల పరిధిలోని గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులను రాజధానికి రప్పించి రికార్డులను పరిశీలించినట్లు తెలుస్తోంది. ఎక్కడెక్కడ ఏ మేరకు అభివృద్ధి పనులు జరిగాయి, ఎంతవరకు బిల్లులు మంజూరయ్యాయి, పనులు జరగకుండా బిల్లులు ఎక్కడ మంజూరు చేశారు వంటి అంశాలపై ఎసిబి అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ పరిధిలో జరుగుతున్న ఏకలవ్య మోడల్ పాఠశాలల నిర్మాణ పనులకు సంబంధించిన రూ.35కోట్ల బిల్లులు మంజూరుకు రూ.5కోట్లు లంచం డిమాండ్ చేయడం, తొలి విడతగా రూ.25లక్షలు తీసుకుంటుండగా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ ఎసిబి అధికారులకు చిక్కడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనానికి దారితీసింది. ఇప్పటికే గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపాలు ఎక్కువగా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. నాణ్యతా లోపాలను ఎత్తి చూపకుండా ఉండేందుకే ఇంజినీర్లు పెద్ద ఎత్తున పర్సంటేజ్‌లు డిమాండ్ చేస్తున్నారనేది స్పష్టంగా కనిపిస్తోంది. గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖలో ఎఇ స్థాయి నుంచి చీఫ్ ఇంజనీర్ స్థాయికి ఎదిగిన శ్రీనివాస్‌కు అనుకూలంగా పని చేసే ఇఇలు, డిఇలు, ఎఇలు వున్నారు. ఆయన మాటే వేదవాక్కుగా భావించి అడ్డగోలుగా బిల్లు లు మంజూరు చేయడం శాఖలో గత కొంతకాలంగా సాగింది. ఇలాంటి వ్యవహారాలపై ఎసిబి అధికారులు దృష్టి సారించి విచారణ చేపడుతున్నట్లు తెలిసింది.

వెట్‌మిక్స్‌తో నిర్మించడం వల్ల ఛిద్రమైన తోణాం-మెట్టవలస రోడ్డు

అసంపూర్తి పనుల వెనుక అధికారుల హస్తం

పార్వతీపురం ఐటిడిఎ పరిధిలోని పలు మండలాల్లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను అసంపూర్తిగా వదిలేయడం వెనుక గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారుల ప్రమేయం వున్నదనే ఆరోపణలు ఉన్నాయి. సాలూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకం కింద చాలా గిరిజన ప్రాంతాల్లో బిటి రోడ్లు మంజూరయ్యాయి. ఈ రోడ్ల నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేయడంతో అవి పూర్తిగా ఛిద్రమయ్యాయి. సాలూరు మండలంలోని తోణాం రోడ్డు నుంచి మెట్టవలస వరకు ఉపాధి హామీ చట్టం కింద బిటి రోడ్డు మంజూరైంది. అయితే ఈ రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ వెట్ మిక్స్ వేసి అసంపూర్తిగా వదిలేశారు. గత ప్రభుత్వం హయాంలో చేసిన పనులకు బిల్లులు మంజూరు చేశారు. వెట్ మిక్స్ వేసినంత వరకు చేసిన పనుల్లో కాంట్రాక్టర్లకు బాగా డబ్బులు మిగిలాయి. ఈ బిల్లుల మంజూరులో డిఇ, ఎఇలకు పెద్ద ఎత్తున పర్సంటేజ్‌లు అందాయి. దీంతో కాంట్రాక్టర్లకు ఇంజినీరింగ్ అధికారులు అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి. అయితే తర్వాత చేయాల్సిన బిటి రోడ్లు నిర్మాణ పనులు చేయకుండా వదిలేయడంతో వేసిన వెట్ మిక్స్ రోడ్లు పాడయ్యాయి. గుంతలతో నిండిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో బిటి రోడ్ నిర్మాణ పనులు చేయడం వల్ల కాంట్రాక్టర్లకు డబ్బులు మిగిలే పరిస్థితి లేదు.

ఇలాంటి రోడ్లు సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల్లో సుమారు 20 వరకు వున్నాయి. ఈ రోడ్లన్నీ వెట్ మిక్స్ వేసి వదిలేయడంతో ఇప్పుడు ఛిద్రమయ్యాయి. కాంట్రాక్టర్లకు కాసులు కురిపించే వెట్ మిక్స్ పనులు చేయించి బిటి రోడ్లు నిర్మాణ పనులు చేయకుండా వదిలేయడం వెనుక గిరిజన సంక్షేమ ఇంజనీర్ల నిర్లక్ష్యం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి ఇంజినీరింగ్ అధికారులు బిటి రోడ్లు నిర్మాణంలో ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేసినట్లు తెలుస్తోంది. గిరిజన సంక్షేమ ఇఇగా ఉన్న అధికారే గతంలో సబ్ డివిజన్ డిఇగా విధులు నిర్వహించి ఈ పనులు చేయించారు. ఆయన అవినీతి దాహం కారణంగానే నియోజకవర్గంలో చాలా గిరిజన గ్రామాలకు బిటి రోడ్లు నిర్మాణ పనులు జరగలేదనే ప్రచారం సాగుతోంది.

గ్రీన్ అంబాసిడర్ల బకాయి వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - కురుపాం

కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల పంచాయతీలల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు, పారిశుధ్య కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు, కార్యదర్శి బివి రమణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నవీన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుకు ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని ప్రభుత్వం నేరుగా పారిశుధ్య కార్మికులకు (గ్రీన్ అంబాసిడర్లకు) జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మిగిలిన మండలాల కంటే గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఏజెన్సీ మండలాల్లో వేతన బకాయిలు అధికంగా ఉన్నాయని, సుమారు 8 నెలల వేతనాలు చెల్లించాల్సి ఉందని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. కొన్ని పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు నిధులను దుర్వినియోగం చేస్తూ పారిశుధ్య కార్మికులైన గ్రీన్ అంబాసిడర్లకు తీవ్ర నష్టం చేస్తున్నారని, చెల్లిస్తున్న అరకొర వేతనాల్లో కూడా కోతలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం హెల్త్ అలవెన్స్ రూ.4వేలు జీతంతో కలిపి చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అవి అమలు చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో కార్మికులను ఐక్యం చేసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల గ్రీన్ అంబాసిడర్ల యూనియన్ నాయకులు బిడ్డ మాస, తోయక పెంటయ్య, బిడ్డక ప్రసాదు, మిన్నారావు, పాండు తదితరులు పాల్గొన్నారు.

కురుపాంలో ఎంపిడిఒ కార్యాలయ సిబ్బందికి వినతిని అందజేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు, సిఐటియు నాయకులు

గుమ్మలక్ష్మీపురం : గ్రీన్ అంబాసిడర్లకు బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, ఆ సంఘం నాయకులు మండంగి పైడయ్య డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాల ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రాజేష్‌కు వినతి ఇచ్చారు. అధికారులు చొరవ తీసుకొని బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో కార్మికులను ఐక్యం చేసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ల యూనియన్ మండల నాయకులు బిడ్డ మాస, తాడంగి అప్పారావు, తిరునాధరావు, కోలక వెంకట్రావు, ఆరిక తిరుపతిరావు, అనంతరావు, మాధవరావు, తోయక పెంటయ్య తదితరులు ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో నేర నియంత్రణ : ఎస్‌పి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

సాంకేతిక పరిజ్ఞానంతో నేర నియంత్రణను మరింత సమర్ధవంతంగా పరిష్కరించకోవచ్చునని ఎస్‌పి ఎస్‌వి మాధవరెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో అధునాతన హంగులతో, ఆధునిక, సాంకేతిక సదుపాయాలతో కొత్తగా ఏర్పాటు చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్, విమెన్ వెల్నెస్ రూమ్‌లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ ద్వారా పోలీసింగ్‌లో కొత్తదనాన్ని తీసుకొచ్చి, ప్రజలకు మరింత భద్రత కల్పించడమే లక్ష్యమని, సమాజ రక్షణ, నేర నియంత్రణ, అత్యవసర సహాయ చర్యలు వేగవంతంగా నిర్వహించబడతాయని తెలిపారు. ఆధునిక వీడియో వాల్, సెంట్రలైజ్డ్ మానిటరింగ్ సిస్టమ్ సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణలో సత్వర నిర్ణయాలు, అత్యవసర పరిస్థితుల్లో త్వరిత స్పందన, పౌరులకు భద్రత, శాంతి భద్రత కాపాడడం, అన్ని హెల్ప్‌లైన్లను ఒకే వేదికలో డయల్ 112, మహిళల హెల్ప్‌లైన్, అత్యవసర కాల్ మానిటరింగ్ వంటివాటిని నిరంతరం 24/7 సిబ్బంది పర్యవేక్షిస్తారని, ప్రజలతో పోలీసుల మధ్య త్వరిత అనుసంధానం, నేర నిరోధక చర్యలకు టెక్నాలజీ మద్దతు, జిల్లాలో న్యాయ, శాంతి భద్రత స్థిరీకరణ వంటి ప్రయోజనం కలుగుతుందన్నారు. అనంతరం మహిళల కోసం కొత్తగా నిర్మించిన విమెన్ వెల్నెస్ రూమ్‌ను ప్రారంభించారు. దీనిద్వారా మహిళలు ఉద్యోగ ప్రదేశంలో సేదతీరేందుకు, విశ్రాంతి పొందేందుకు ప్రత్యేకంగా సురక్షితమైన, సౌకర్యవంతమైన విశ్రాంతి వాతావరణం కల్పించడం కోసం విమెన్ వెల్నెస్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కార్యాలయంలో, జిల్లా పోలీసు బృందానికి కొత్తగా వచ్చిన ఆధునిక బ్యాండ్ పరికరాలను ఎస్పీ ఆవిష్కరించారు. పోలీస్ సిబ్బంది తమ క్రమశిక్షణతో పాటు కళారంగంలోనూ ప్రతిభ చూపాలని, అదేవిధంగా నూతనంగా బ్యాండ్ బందలోకి వచ్చిన సిబ్బందిని పలకరించి ఆధునిక బ్యాండ్ పరికరాల పట్ల మంచి తర్ఫీదు పొందాలన్నారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బీ సిఐ రమేష్, సైబర్ సెల్ సిఐ శ్రీనివాసరావు, డిసిఆర్‌బి సిఐ ఆదాం, ఎఆర్ ఆర్‌ఐలు నాయుడు, రాంబాబు, ఆర్‌ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభిస్తున్న ఎస్‌పి మాధవరెడ్డి

బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి : పిఒ

ప్రజాశక్తి - సీతంపేట

ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఐటిడిఎ పిఒ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. గురువారం ఆయన మండలంలో పూతికవలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని వాటిని సాకారం చేసుకొనేలా ప్రణాళికలు రూపొందించుకొని చదవాలని సూచించారు. పాఠ్యాంశాలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెట్టాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. వసతి గృహంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మండలంలోని గూడంగి కాలనీలో నిర్మిస్తున్న మల్టీపర్పస్ సెంటర్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ భవన నిర్మాణంలో నాణ్యత లోపించకూడదన్నారు. పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందికి సూచించారు. అనంతరం మండలంలోని మర్రిపాడు పిహెచ్‌సిని పరిశీలించారు. పిహెచ్‌సిలో అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐటిడిఎ ఎపిఒ జి.చిన్నబాబు, డిఇ కె.నాగభూషణ్, పిహెచ్‌సి వైద్యాధికారులు సత్యవేణి, తిరుపతరావు, పూతికవలస పాఠశాల హెచ్‌ఎం శారద సిబ్బంది, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలతో కలిసి భోజనం చేస్తున్న పిఒ పవార్ స్వప్నిక్ జగన్నాథ్

గురుపూజోత్సవానికి అక్రమ వసూళ్లు

- డిఇఒ కార్యాలయం కనుసన్నల్లో దందా
- కొత్త సాంప్రదాయానికి తెర తీసిన అధికారులు

ప్రజాశక్తి -పార్వతీపురం

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల నుంచి దండిగా వసూళ్ల పర్వం సాగినట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఉపాధ్యాయుడుగా పని చేసిన డాక్టర్ సర్వేపల్లి ఆ వృత్తి కే వన్నె తెచ్చారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగిన ఆయన జయంతి రోజున ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలనే నెపంతో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం కనుసన్నల్లో ఈ వసూళ్ల దందా నడిచినట్లు తెలుస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా సరికొత్త సాంప్రదాయానికి జిల్లా విద్యాశాఖ అధికారులు తెరలేపడం చర్చనీయాంశమవుతోంది. చిన్న ప్రయివేటు పాఠశాలలతో పాటు మధ్యతరహా, కార్పొరేట్ పాఠశాలల నుంచి లక్షల్లో వసూలు చేసినట్టు తెలిసింది. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో కీలక ఉద్యోగి దగ్గరుండి ఈ దందాను నడిపించారనే వాదనలు వినిపిస్తున్నాయి. చిన్న చిన్న పాఠశాలల నుంచి వెయ్యి రూపాయలు, కార్పొరేట్ పాఠశాలల నుంచి ఐదువేల రూపాయలు పైనే వసూలు చేసినట్లు సమాచారం. ఏటా గురుపూజోత్సవాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించడానికి ప్రభుత్వం కూడా కొంతమేర నిధులు మంజూరు చేస్తుంది. ఆ నిధులతో జిల్లాలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమం నిర్వహిస్తారు. అయితే ఈ ఏడాది కొత్తగా ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల నుంచి వసూళ్ల దందా నడిపించడంపై కొన్ని ప్రయి వేటు పాఠశాలల యాజమాన్యాలు పెదవి విరుస్తున్నాయి. ఏటా వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేసే కార్పొరేట్ పాఠశాలల నుంచి వసూలు చేసినా తప్పులేదని, చిన్న చిన్న పాఠశాలల నుంచి కూడా వసూళ్ల దందా నడిపించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నిరంతరం యూరియా సరఫరా : కలెక్టర్

ప్రజాశక్తి -పార్వతీపురం

జిల్లాలోని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగుతోందని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 633 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉందన్నారు. రాబోయే 10 రోజుల్లో మరో 2,500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుందని స్పష్టం చేశారు. ఈనెల 3న స్పిక్ కంపెనీ ద్వారా 262 మెట్రిక్ టన్నుల యూరియా రైతు సేవా కేంద్రాలకు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. శుక్రవారం కోరమాండల్, ఐపీల్ కంపెనీల నుంచి 600 మెట్రిక్ టన్నుల యూరియా రైతు సేవా కేంద్రాలకు సరఫరా కానుందన్నారు.

మండలాల వారీగా 600 మెట్రిక్ టన్నుల పంపిణీ ప్రణాళిక

బలిజిపేట -52 టన్నులు, పార్వతీపురం-58, సీతానగరం - 48, సాలూరు-36, మక్కువ-36, పాచిపెంట-48, జిఎల్ పురం-36, కురుపాం-42, జియ్యమ్మవలస-46, గరుగుబిల్లి-44, కొమరాడ-34, పాలకొండ-48, వీరఘట్టం-60, భామిని-36, సీతంపేట-36 టన్నులు

రైతులు తప్పని సరిగా తమ వేలిముద్రలు నమోదు చేసుకుని ఆధార్ అధీకృత విధానం ద్వారా యూరియా కొనుగోలు చేయాలన్నారు. అధికంగా ఎరువులను వినియోగిస్తే దోమపోటు, పొడతెగులు వంటి చీడ పీడల ఉధృతి పెరిగే అవకాశం ఉందని, కావున నిర్దేశించిన మోతాదులోనే యూరియాను వినియోగించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఎలాంటి అంతరాయం కలగకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా అందుబాటులో తెస్తున్నామని, రానున్న రోజుల్లో సమృద్ధిగా మరింత యూరియా సరఫరా జరగనున్నందున, ముందస్తుగా కొనుగోలు చేయవద్దని కలెక్టర్ రైతులకు మనవి చేశారు. అధిక ధరలకు యూరియా అమ్మితే సమీపంలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని, ఎరువుల చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు

జిల్లా కేంద్రంలో 94401 04317, 79894 34766 ఫోన్ నంబర్లతో ఒక కంట్రోల్ విభాగం ఏర్పాటు చేశామన్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా పై ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని అన్నారు.

సబ్ డివిజన్ వారీగా కంట్రోల్ విభాగం ఫోన్ నంబర్లు

పార్వతీపురం డివిజన్	- 8331056268
కురుపాం డివిజన్	- 8331056266
పాలకొండ డివిజన్	- 8331056206
సాలూరు డివిజన్	- 8331056265

సత్వర గుర్తింపుతోనే కేన్సర్ నివారణ

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

సత్వర గుర్తింపుతో కేన్సర్ బారి నుంచి తప్పించవచ్చని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు అన్నారు. ఎన్‌సిడి 4.0లో భాగంగా కేన్సర్ స్క్రీనింగ్‌పై సిహెచ్‌ఒ, ఎఎన్‌ఎంలకు ఎన్సీడి పిఒ డాక్టర్ జగన్ మోహన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎన్‌జిఒ హోంలో శిక్షణ నిర్వహించారు. గైనకాలజిస్ట్, డెంటల్ వైద్యులు కేన్సర్ స్క్రీనింగ్‌పై పవర్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ అందించారు. శిక్షణా కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ కేన్సర్‌లో ముఖ్యంగా నోటి, రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార కేన్సర్లు ఎక్కువగా నమోదవుతున్నా యని, క్షేత్ర స్థాయిలోనే సకాలంలో గుర్తించి, సరైన చికిత్స అందిస్తే, వ్యాధి తీవ్రత కాకుండా ఉంటుందన్నారు. మూడు రకాల కేన్సర్లను వైద్య తనిఖీలు, పరీక్షలతో అనుమానిత లక్షణాలను వైద్య సిబ్బంది ఎలా గుర్తించాలి, తదుపరి కార్యాచరణపై శిక్షణలో వివరించిన అంశాల్ని వైద్యాధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పక్కగా అమలు జరిపి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. అలాగే బిపి,షుగరు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను పర్యవేక్షణ చేయాలన్నారు. డాక్టర్ జగన్ మోహనరావు మాట్లాడుతూ ఎన్సీడి4.0 సర్వేలో కేన్సర్ స్క్రీనింగ్‌పై వైద్యారోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఇందుకు సంబంధించి జిల్లా స్థాయి శిక్షణను బ్యాచ్‌ల వారీగా నిర్వహిస్తూ కేన్సర్ సర్వే, స్క్రీనింగ్‌లకు వైద్యాధికారులు, సిబ్బందిని సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా డిఐఒ డాక్టర్ విజయమోహన్, ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ కౌశిక్, ట్రైనర్స్ గైనకాలజిస్ట్ డా.పూర్ణ చంద్రిక, డెంటల్ సర్జన్స్ డా.సుకృత, డా.రమ్య, డిఇఒ తాజ్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ సినిమా చూసిన మాజీ డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి - సాలూరు.

ప్రముఖ నటుడు, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి నటించిన యూనివర్సిటీ సినిమాపే గురువారం మాజీ డిప్యూటీ సిఎం పి.రాజన్నదొరతో సహ వైసిపి నాయకులు, కార్యకర్తలు తిలకించారు. పట్టణంలోని లక్ష్మీ థియేటర్‌లో యూనివర్సిటీ సినిమాని రాజన్నదొర నటుడు నారాయణమూర్తితో కలిసి చూశారు. గత కొద్దిరోజులుగా నారాయణమూర్తి ఈ సినిమా ప్రమోషన్ పనిలో భాగంగా పట్టణంలో ప్రముఖులను కలిసి చిన్న సినిమాలను ఆదరించాలని కోరుతున్నారు.

యూనివర్సిటీ సినిమాను తిలకిస్తున్న రాజన్నదొర, ఆర్.నారాయణమూర్తి

మల్లేశ్వరరావును అభినందిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

పలువురికి ఎమ్మెల్యే అభినందనలు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు, నాటక అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)ను ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి క్యాంప్ కార్యాలయంలో గురువారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కష్టించి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపుతో పాటు మంచి పదవులు దక్కుతాయని, బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, ఎఎంసి చైర్‌పర్సన్ కడ్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం టిడిపి మండల అధ్యక్షులు అడ్డాకుల నరేష్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్‌రావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్, గుమ్మలక్ష్మీపురం బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, డుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, నాయకులు దాసు, లోవరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

కెవికె ఆధ్వర్యంలో గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి - సీతంపేట

రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో హెచ్‌ఎంటిసి తురాయపువలసలో గిరిజన యువతీ యువకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని సుందరిగూడ, ధోనిబాయి, చాపరాయిగూడ, మల్లి, వలసగూడ గ్రామాల సంబంధించి 50 మంది టెన్త్ క్లాస్ నుంచి డిగ్రీ వరకు చదువుకున్న యువతి యువకులకు జీడి మామిడి, మామిడి, పనస, సపోటా మొదలగు పండ్ల మొక్కలలో అంటుకట్టే విధానంపై శిక్షణ ఇచ్చారు. పోట్రేళ్ల నారు మొక్కలు పెంపకంపై నైపుణ్య శిక్షణను ఉద్యానశాఖ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిపై మెలకువల నేర్పించారు. కార్యక్రమంలో ఐటిడిఎ పిహెచ్‌ఎ ఎస్‌వి గణేష్, సీతంపేట ఉద్యాన అధికారి జయశ్రీ, కాంతారావు తదితరులు పాల్గొన్నారు .

మహిళతో మాట్లాడుతున్న డిఎల్‌డిఒ నాగభూషణరావు

ఇంటింటి చెత్త సేకరణ పరిశీలన

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని సూరంపేట, మరిపివలస పంచాయతీల్లో ఇంటింటి చెత్త సేకరణను డిఎల్‌పిఒ ఎం.నాగభూషణరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి బుట్ట బుట్ట ద్వారా చెత్త సేకరణ చేసి తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. అలాగే చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేసి దాని ద్వారా ఆర్థిక వనరుగా మార్చుకోవాలన్నారు. మంచినీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ వాటర్ ట్యాంక్‌లో బ్లీచింగ్ కలిపి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.మురళీకృష్ణ గ్రామ పెద్దలు క్రాప్ మిత్రులు పాల్గొన్నారు.

జీడి మామిడి అంతర్ పంటలపై శిక్షణ

ప్రజాశక్తి - సీతంపేట

జీడిమామిడిలో అంతర్ పంటలపై శిక్షణ ఇప్పగూడలో గురువారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జీడిమామిడిలో వేసుకోవాల్సిన పసుపు, పైనాపిల్ సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా రస్తాకుంటబాయి నుంచి ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసరాజు గిరిజన రైతులకు సాగు విధానాల గురించి అవగాహన కల్పించారు. ఐటిడిఎ పిహెచ్‌ఒ వెంకట గణేష్ ఇచ్చిన మారిషస్ వెరైటీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాని గురించి అధిక దిగుబడి తక్కువ పెట్టుబడి వివరించారు. ఉద్యాన అధికారి జయశ్రీ ఉద్యాన శాఖ ద్వారా లభించే పథకాలు గురించి అవగాహన కల్పించారు. దీని తర్వాత కెవికె ద్వారా ఇచ్చిన పసుపు, పైనాపిల్ పరిశీలించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సవర తోట మొకలింగం, వెలుగు సంస్థ డైరెక్టర్ సంజీవరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌కు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి - సీతానగరం

ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్‌కు సిద్ధంగా ఉండాలని ఎంపిడిఒ ఎంఎస్ ఎల్‌ఎన్ ప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ, మెటీరియల్ పనులు సంబంధించి అన్ని రికార్డులు సరి చేసుకుని వచ్చే సోషల్ ఆడిట్ టీంకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ ఎపిఒ బాలకృష్ణ, ఇసి సోమేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఆపరేట్లో తదితరులు పాల్గొన్నారు.

కాఫీ, మిరియాల తోటల పెంపకం చేపట్టాలి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఏజెన్సీ మండలాల్లో ఐటిడిఎ ద్వారా కేంద్ర కాఫీ బోర్డు సహకారంతో కాఫీ, మిరియాలు పెంపకాలు చేపట్టి గిరిజన యువతకు, రైతులకు ఉపాధి చూపాలని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్లా సురేష్ కోరారు. గతంలో ఈ ప్రాంతానికి వచ్చిన అధికార బృందం మన్యం జిల్లాలో కాఫీ పంటను పండించేందుకు అనువుగా ఉందని గుర్తించారని వాణిజ్య పంటల ద్వారా గిరిజనులకు ఉపాధి కల్పించాలని కోరారు. వలసలు నివారించి గిరిజన నిరుద్యోగ యువతను ఆదుకోవాలని అన్నారు.

సిఐ చంద్రమౌళి బదిలీ

ప్రజాశక్తి - పాలకొండ

పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.చంద్రమౌళి బదిలీ అయ్యారు. పార్వతీపురం మన్యం జిల్లా డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్లో సిఐ గా విధులు నిర్వహిస్తున్న ఎ.ప్రసాదరావును ఇక్కడ సిఐగా నియమించారు. చంద్రమౌళికి ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు

ప్రజాశక్తి - సీతానగరం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కొయ్యన శ్రీరాములు, దేవదూతల రామారావు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.ప్రసన్నలక్ష్మి, తోటి ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు. వారి పాఠశాలలో ఉపాధ్యాయులకు వారి సేవలను గుర్తించి ఎంపిక చయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు

ఉత్తమ ఉపాధ్యాయులను అభినందిస్తున్న హెచ్‌ఎం

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మక్కువ : విజయనగరం జిల్లా బొండపల్లి పెట్రోలు బంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయి. బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో బొలెరో వ్యాన్‌ను ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో మండలంలోని వెంకటభైరిపురం గ్రామానికి చెందిన దాసరి సాయి (20) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన ఆకుల రాజేష్, ఎన్ రఘు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108లో జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. వినాయక ఉత్సవాలకు విశాఖ నుంచి స్వగ్రామం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

ప్రకృతి సేద్యాన్ని పరిశీలించిన ఎన్‌జిఒ బృందం

ప్రజాశక్తి - పాచిపెంట

ప్రకృతి సేద్యం వల్ల లాభాలు, అంతర్ పంటల వల్ల కలిగే ఫలితాలను తెలుసుకొనేందుకు మహారాష్ట్ర, చత్తీష్‌గడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ నుండి 16 మంది సభ్యులతో కూడిన డిఎస్‌సి ఎన్జీవో బృందం మండలంలో పర్యటించింది. ఈ సందర్భంగా అమ్మవలస, కర్రివలసలో అమలవుతున్న ప్రకృతి సేద్య పనులను పరిశీలించారు. అనంతరం మహిళా రైతులు ఆల్తి సరస్వతమ్మ, లండ సుమలతతో మాట్లాడి ప్రకృతి సేద్య అనుభవాలను తెలుసుకున్నారు. గత మూడేళ్ల నుంచి ప్రకృతి సేద్యం చేస్తున్నామని, ముఖ్యంగా ప్రకృతి సేద్యంలో మొక్కజొన్న, పత్తి పంటల్లో ఆకుకూరలు, చోడి, వేరుశనగ, మినుములు వంటివి అంతర్ పంటలుగా సాగు చేయాలన్నారు. కంది, ఆముదం గట్లపై నాటుకోవడం వల్ల ప్రధాన పంటకు కావాల్సిన పెట్టుబడి అంతర్ పంటల ద్వారా సంపాదించవచ్చన్నారు. గత ఏడాది రూ.15 వేలకు పైగా అదనపు ఆదాయాన్ని పొందామని వివరించారు. ఈ సందర్భంగా ప్రకృతి సేద్య రీజనల్ ట్రైనింగ్ ఆఫీసర్ హేమ సుందర్ మాట్లాడుతూ ఏకపంట విధానం వల్ల నేల లోపల, బయట జీవవైవిద్యం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రకృతి సేద్య జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ పురుగులు, తెగుళ్ల నివారణకు నీమాస్త్రం పంచ పత్ర కషాయం దశపర్ని వంటి ఉపయోగపడతాయని, జిల్లేడు కషాయం పిచికారీ చేసుకుంటే జిల్లేడులో ఉన్న పోషకాలు పంటల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. వరి, పత్తి పంటలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం జీవామృతం తయారీ జిల్లేడు కషాయం తయారీలను బృంద సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, ఎంఎస్‌ఎఫ్ దేవీ ప్రసాద్, ప్రకృతి సేద్య ఎంటి, సిఆర్‌పి, ఐసిఆర్పీలు పాల్గొన్నారు

అమ్మవలసలో ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌సి ఎన్‌జిఒ బృందం

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఇఒలు, యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ ఆధ్వర్యాన టీచర్స్ డే

ప్రజాశక్తి - వీరఘట్టం

స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యాన గురువారం ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఒలు డి.గౌరినాయుడు, ఆర్.ఆనందరావు మాట్లాడుతూ పిల్లలపై ఉపాధ్యాయులు దృష్టిసారించి మెరుగైన విద్యను అందించాలని ఆకాంక్షించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు స్థానిక జెడ్‌పి హైస్కూల్ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు గుర్తింపు తెచ్చిన మహానుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణను స్మరించుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా రోల్ పెంచిన గంగంపేట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.భాస్కరరావు, నడుకూరు ఎంపి యుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.కమలయ్య, తెట్టంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.నాగమణి, స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెపి నాగమణి, పెద్దూరు హెచ్‌ఎం ఎస్.విశాలాక్షి, మూలలంక హెచ్‌ఎం ఆదిలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, గౌరవాధ్యక్షులు ఎ.స్వామిబాబు, అధ్యక్షులు బి.దుర్గాప్రసాద్, కార్యదర్శి కె.గోవిందరావు, ఎ.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల్లేకుండా చదువులెలా?

ప్రజాశక్తి - పార్వతీపురం

గిరిజన సంక్షేమ, గురుకుల కళాశాలల్లో అధ్యాపకులు లేకుండా చదువులెలా సాగుతాయని గిరిజన సంక్షేమం సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్వతీపురం ఐటిడిఎ పరిధిలోని పాచిపెంట మండలం పి.కోనవలస గిరిజన బాలికల గురుకుల కళాశాల లో తెలుగు, ఇంగ్లీష్, లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, గుమ్మలక్ష్మీపురం మండలం భద్రగిరి గిరిజన గురుకుల కళాశాలలో, ఇంగ్లీష్, కెమిస్ట్రీ, జువాలజీ, కురుపాం బాలికల కళాశాలలో, ఇంగ్లీష్, ఫిజిక్స్, భద్రగిరి బాలుర గురుకుల కళాశాలలో ఎకనామిక్స్, సీతానగరం మండలం, జోగిపేట ఎస్‌ఒలో తెలుగు, పి.కోనవలస బాలుర కళాశాలలో ఫిజిక్స్ సబ్జెక్టులకు అధ్యాపకులు లేరని, ఇదే పరిస్థితి పాడేరు, సీతంపేట ఐటిడిఎలో కూడా ఉందని అన్నారు. ఇలా అయితే పేద గిరిజన విద్యార్థుల ఇంటర్మీడియట్ చదువులు సాగేదెలా? అని ప్రశ్నించారు. తక్షణమే అధ్యాపక నియామకాలు చేపట్టాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.

కాశీపేట ఎస్ డబ్ల్యూపిసి పరిశీలన

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని కాశీపేట ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాలను డిప్యూటీ ఎంపిడిఒ కెకె వర్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరుచేసి వర్మీ కంపోస్టు తయారు చేసి సేంద్రియ ఎరువుకు ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా ఆర్థిక వనరులు పంచాయతీ సేకరించుకోవాలన్నారు. అలాగే నీళ్ల ట్యాంకులను క్లీనింగ్ చేయాలన్నారు. ప్రతిరోజు ఈ వ్యాప్‌ను వినియోగించి ఎస్‌డబ్ల్యూబిసి కేంద్రాలను యాప్‌ల ద్వారా ప్రతిరోజు నమోదు చేయాలన్నారు. సీజనల్ కావడంతో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల శ్రీలక్ష్మి, గ్రామస్తులు, క్రాస్‌మిత్రులు పాల్గొన్నారు.

విడివికె కేంద్రాలు సందర్శన

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని విడివికె కేంద్రాలను డిఆర్‌డిఎ పీడీ ఎం.సుధారాణి గురువారం సందర్శించారు. మండ విడివికె మోడల్‌గా తయారు చేస్తే చీపుర్లకు కొంత గిట్టుబాటు ధర వస్తుందని అన్నారు. పార్వతీపురంలో కేవలం అటవీ ఉత్పత్తులు షాప్ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారని చెప్పారు. ముడిసరుకులు ప్లాస్టిక్‌లో మోడల్స్ తక్కువ ధరకు వచ్చేలా తయారు చేయాలన్నారు. దిబ్బగూడలో పేపర్ ప్లేట్స్ తయారు కేంద్రాన్ని సందర్శించారు. అదేవిధంగా స్త్రీ నిధి రుణాలు రికవరీ చేయాలన్నారు. పీడీ వెంట డిపిఎం రమణ, అనిల్, సురేష్, ఎపిఎం కమలకుమారి, సీసీలు పాల్గొన్నారు.

కురుపాంలో నేడు విద్యుత్ కోత

ప్రజాశక్తి - కురుపాం

పార్వతీపురం నుంచి గుమ్మలక్ష్మీపురం వెళ్లే 33 కెవి లైన్‌కు తగులుతున్నటు వంటి చెట్టుకొమ్మలు తొలగించడం, కురుపాం సబ్‌స్టేషన్ మరమ్మతులు చేపట్టడం కోసం శుక్రవారం ఉదయం 8:30 నుంచి 1:00 వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ డిఇ ఎం.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపాంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్‌తో కూడుకున్న పనులన్నీ కూడా సకాలంలో చేసుకొని విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

పాలకొండ : మండలంలో నవగాం 33/ 11 కెవి పనులు నిర్వహణ నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డిఇఇ విష్ణుమూర్తి తెలిపారు. తుమరాడ, ఎం.సింగపురం, బాసూరు తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

దశమంతపురంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని దశమంతపురంలో గురువారం స్థానిక వైద్యాధికారి బి.ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, జ్వర పీడితులు, మధుమేహ, రక్తపోటు, తదితర రకాలైన రోగులకు ప్రత్యేక వైద్య తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్‌ఎం, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

చెల్లంనాయుడువలసలో సంచరిస్తున్న నైజీరియా పక్షులు

చెల్లంనాయుడువలసకు చేరుకున్న నైజీరియా పక్షులు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని చెల్లంనాయుడువలసకు నైజీరియా పక్షులు చేరాయి. ఈ గ్రామంలో గల చింత చెట్లుపైన ఆహ్లాదకరంగా కనిపించే నైజీరియా పక్షుల అందాలను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తిలకించారు. పక్షులు చెట్లపై ఉన్నాయన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, పలువురు టిడిపి నాయకులతో కలిసి గురువారం ఆ స్థలానికి చేరుకున్నారు. ఈ పక్షుల రాకపోకలపై ఆయన స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నైజీరియా దేశం నుంచి ఈ ప్రాంతానికి ప్రతి ఏటా పక్షులు వచ్చి ఈ చెట్లపై గూడ్లను ఏర్పాట్లు చేసుకుని గుడ్లు పెట్టి వాటిని పొదిగి పిల్లలు పెద్దవి అయిన తర్వాత తిరిగి ఆ దేశానికి వెళ్ళిపోతుంటాయని స్థానికులు తెలిపారు. సుమారు 8 నెలల పాటు సీతానగరం మండలంలో ఈ పక్షులు సంచరిస్తూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పక్షులు సంచరించే ప్రదేశాన్ని పర్యాటక ప్రదేశంగా గుర్తించాలని సంబంధిత మంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలిపారు.

వసూళ్లు తప్ప... సౌకర్యాలు నిల్

వారపు సంతంతా సమస్యల మయం

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పట్టణ శివారులో మార్కెట్ యార్డ్ పరిధిలో ఉన్న వారపు సంత కనీస సౌకర్యాలు లేక సమస్యలమయంగా ఉందని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా గురువారం సంత జరుగుతున్న సమయంలో కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ పార్వతీపురం మార్కెట్ యార్డులో పశువుల సంతకు ప్రతి గురువారం దున్నలు, గేదెలు, ఎడ్లు, ఆవులను, గొర్రెలు, మేకలు, కోళ్లు తీసుకుని అమ్మకాలు, కొనుగోలు జరిపేందుకు రైతులు వస్తున్నారని, అయితే సంత జరుగు ప్రదేశమంతా బురదతో, వర్షపు నీటితో చెత్త, చెత్తగా ఉండి నడవడానికి కూడా వీలు లేకుండా ఉందని అన్నారు. కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేదని, మార్కెట్ యార్డ్ అధికారులు చెస్ రూపంలో, మున్సిపల్ అధికారులు ఆశీలు వసూళ్ల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ సంతను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కానీ ఇక్కడ పరిస్థితి అధ్వానంగా ఉందని, దీనిపై అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిపి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, బంకురు సూరిబాబు, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఉమామహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా నిర్మూలన రహితంగా సీతంపేట

ప్రజాశక్తి - సీతంపేట

నాటు సారా నిర్మూలన చేసేందుకు చేపట్టిన ఎక్సైజ్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా పాలకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో సీతంపేట మండలానికి ప్రత్యేకంగా తీసుకొవడం జరిగిందని ఎంపిపి బి.ఆదినారాయణ, తహశీల్దార్ డి.శ్రీకన్య, ఎక్సైజ్ సిఐ కె.సూర్యకుమారి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆదినారాయణ అధ్యక్షతన మండల కమిటీలో భాగంగా ఎక్సైజ్ తహశీల్దార్ ఎస్సై ఎంపిడిఒ మండల కమిటీ సభ్యులు ఆమోదిస్తూ సీతంపేట మండలాన్ని నాటు సారారహిత మండలంగా తీర్మానించినట్టు ఎక్సైజ్ సిఐ కె.సూర్యకుమారి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో నిర్వహించామన్నారు. దీనిలో భాగం సారా తీవ్రతను బట్టి సీతంపేట మండలంలో గల గ్రామాలను ఎబిసి కేటగిరీలుగా విభజించామని తెలిపారు. అందులో ఎ- కేటగిరి 4 గ్రామాలు, బి కేటగిరి 2 గ్రామాలు, సి కేటగిరి7 గ్రామాలుగా గుర్తించమన్నారు. ఆ గ్రామాలకు ఒక్కొక్క అడాప్షన్ అధికారి నియమించామని తెలిపారు. గ్రామ సర్పంచ్ వివిధ ప్రభుత్వ శాఖ ఉద్యోగులతో గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా మండల స్థాయిలో చైర్మన్, ఎంపిపి కన్వీనర్లుగా, ఎక్సైజ్ సిఐ, తహశీల్దార్, ఎంపిడిఒ, ఎస్సై కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారని తెలిపారు. సీతంపేటలో ఎబిసి గ్రామాల్లో 13 గ్రామాలు సారారహిత గ్రామాలుగా గుర్తించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బిబి మిశ్రో, ఎస్సై వై.అమ్మనన్నరావు, ఎఎస్ఐ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

మొండెంఖల్‌ను మండలంగా ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కురుపాం

మొండెంఖల్‌ను మండలంగా ఏర్పాటు చేయాలని ట్రైబల్ రైట్స్‌ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఐ.రామకష్ణ, మొండెంఖల్ గ్రామ సర్పంచ్ ఐ.గౌరీశంకర్ గురువారం పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటు సరిహద్దులు మార్చడం కోసం నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. కురుపాం మండలం తూర్పు ముఠా ప్రాంతానికి చెందిన ఆదివాసులు మండల కేంద్రానికి రావాలంటే సుమారుగా 50 నుంచి 60 కిలోమీటర్లు దూరం ప్రయాణించాల్సి వస్తుందన్నారు. తూర్పు ముఠా ప్రాంతంలో 11 గ్రామపంచాయతీలు 15,000 పైగా జనాభా కలిగి ఉన్నారని, మొండెంఖల్ గతంలో తాలూకగా ఉండేదని ఈ ప్రాంతంలో పివిటిజిలు ఎక్కువగా నివసిస్తున్నారని తెలిపారు. కొత్తగా మండలం ఏర్పాటు చేసినట్లయితే పరిపాలనా పరంగా అందరికీ అందుబాటులో ఉంటుందని తెలియజేస్తూ వినతి అందించామన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అసిస్టెంట్ సెక్రెటరీ దుక్క సీతారాం, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా సురేష్, గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గోతులు కప్పి ప్రజల ప్రాణాలు కాపాడండి

ప్రజాశక్తి -కొమరాడ

అంతర్ రాష్ట్ర రహదారిపై ఏర్పడిన గోతులు కప్పి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. మండలంలోని దేవుకోన పంచాయతీ పరిధిలో బంగారం పేట గ్రామ సమీపంలో గల అంతర్ రాష్ట్ర రహదారిపై పెద్దపెద్ద గొయ్యిలు ఏర్పడిన నేపథ్యంలో ఆ గొయ్యిలు పూర్తిగా కప్పాలని కోరారు. పార్వతీపురం నుంచి కూనేరు మీదుగా మూడు రాష్ట్రాలకు వెళ్లే రహదారి మార్గంలో గడిచిన నాలుగేళ్ల నుంచి పెద్దపెద్ద గోతులు ఏర్పడడంతో ఆ గోతుల్లోకి వర్షాలకు నీరు చేరి రోజులు కొద్దీ గంటలకు ట్రాఫిక్ జామ్ అయిన నేపథ్యంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేసిన నేపథ్యంలో కొంతవరకు రోడ్లన్నీ పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి సందర్భంలో ఇంకా ఈ రహదారిపై 36 గోతులు ఏర్పడ్డాయన్నారు. మిగిలిన గోతులను పూడ్చాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు.

చదువుతోపాటు మంచి ఆహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - వీరఘట్టం

చదువుతో పాటు చక్కని ఆహారం తీసుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డిజిఎస్‌వి త్రినాథ విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక కళాశాలలో ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. చదువుకు తగ్గ ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని, ఆ దిశగా విద్యార్థులు నడుచుకోవాలన్నారు. విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని వండి పెట్టాలని నిర్వాహకులు కూడా సూచించారు. ఆయనతో పాటు అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కురుపాం

మండల కేంద్రంలో గల మంతినివలసకు చెందిన కోన మురళి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసి జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ట్రాక్టర్ ప్రమాదం జరగడంతో మురళి నడుముకు తీవ్ర గాయమై మంచానికే పరిమితం కాగా, కొడుకు బాధని తట్టుకోలేక తల్లి వరాలమ్మ మృతి చెందింది. వైద్యానికి కూడా ఇబ్బంది పడుతున్న మురళి విషయాన్ని స్థానిక వాట్సాప్ గ్రూప్‌లో ఆయన్ని ఆదుకోవాలని కోరగా, పలు గ్రూప్‌ల నుంచి సభ్యులు స్పందించి ఆయనకు గురువారం రూ.28,200 అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కర్రి శ్రీరామ్మూర్తి నాయుడు, పొట్నూరు రవికుమార్, ఎస్.రెడ్డి, రవి, ఎస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ పాల్గొన్నారు.

గర్భిణీ మృతిపై విచారణ

ప్రజాశక్తి - పాలకొండ

స్థానిక ఏరియా ఆసుపత్రిలో గత నెల 27న బొమ్మాలి పద్మా అనే గర్భిణీ వైద్యమందక మృతి చెందడంతో దీనిపై గురువారం ఆస్పత్రిలో విచారణ చేపట్టారు. పార్వతీపురం, సీతంపేట ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు జయలక్ష్మి, శ్రీనివాసరావు గైనిక్ వైద్యులు వాగ్దేవి, స్థానిక వైద్యాధికారి రవికుమార్ విచారణ చేపట్టారు. మృతురాలు ఆస్పత్రిలో చేరిన అప్పుడు డ్యూటీ వైద్యులు ఎవరు అన్న వివరాలను తెలుసుకున్నారు. డ్యూటీ వైద్యుల నుంచి కూడా సమాచారం రాబట్టారు. అక్కడున్న నర్సింగ్ సిబ్బందితో కూడా మాట్లాడారు. నివేదికలను ఉన్నతాధికారులకు అందిస్తామని వైద్య బృందం తెలిపింది.

మొరాయించిన మోటర్.. తప్పని నీటి ఇబ్బందులు

ప్రజాశక్తి - పాలకొండ

స్థానిక నగర పంచాయతీ పరిధిలో వాటర్ ట్యాంకు పంపింగ్‌కు సంబంధించిన మోటర్ మొరాయించింది. నాగావళి నదిలో ఉన్న మోటర్ పూర్తిగా మరమ్మతులకు గురవ్వడంతో అధికారులు ముందు చూపు లేకపోవడంతో నీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి కనిపించింది. 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18 వార్డులకు సంబంధించి నీరు సరఫరా అయ్యే పరిస్థితి లేదు. నీటి కోసం పట్టణవాసులు ఇబ్బందులు పడే పరిస్థితి కనిపిస్తుంది. అధికారులు వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మన్యం సీతాఫలాలకు భలే గిరాకీ

సీజన్‌లో వారపుసంతల్లో ముమ్మరంగా అమ్మకాలు

గిరిజన రైతులకు అదనపు ఆదాయాన్నిచ్చే ఫలాలు

ప్రజాశక్తి- కురుపాం

రుచి, నాణ్యతలో మిన్నగా ఉండే మన్యంలోని సీతాఫలాలకు మంచి గిరాకీ ఉంది. ఏటా సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో సీజన్‌ల్లో సీతాఫలలు లభిస్తాయి. కురుపాం, గుమ్మలక్ష్మీపురం వారపుసంతల్లో కావిడ్లు, బుట్టలతో గిరిజన రైతులు వీటిని విక్రయానికి తెస్తుంటారు. కావిడి సీతాఫలాలు రూ.800 నుంచి రూ. 1000 వరకు ధర పలుకుతుంది. విశాఖ, కొత్తవలస తదితర మైదాన ప్రాంతాల నుంచి వ్యాపారులు తరలివచ్చి భారీస్థాయిలో సీతాఫలాలను కొనుగోలు చేసి తరలిస్తుంటారు. మైదాన ప్రాంతంలో వీటికి మంచి డిమాండ్ ఉండడంతో కురుపాం ఏజెన్సీలోని సీతాఫలాలను కొనేందుకు వ్యాపారులు ఎగబడి వస్తుండడం విశేషం. చిన్నవారి నుంచి పెద్దవారి వరకు అందరూ అమిత ఇష్టంగా తినే సీజనల్ సీతాఫలంలో పోషకాలు మెండుగా ఉండడంతో పాటు గుండెపోటు, మధుమేహం, రక్తహీనత, ఆస్థమా వంటి పలు అనారోగ్య సమస్యలకు చక్కటి ఔషధంగా గుర్తింపు ఉండడంతో వీటికి భలే డిమాండ్ ఉంటుందనే చెప్పాలి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి అందుబాటులో ఉండేందుకు వీలుగా స్థానిక గిరిజన రైతులు రోడ్ల వెంబడి బుట్టలతో ఉంచి అమ్మకాలు సాగిస్తుంటారు. అటుగా వచ్చిన వారంతా సీతాఫలాల దుకాణాల వద్ద ఆగి ఎన్నో కొన్ని కొనకుండా వెళ్లరంటే అతిశయోక్తి కాదు. గిరిజన గ్రామాల్లో జంక్షన్ తదితర ప్రాంతాల్లో సీజన్లో రోడ్డు వెంబడి ఇరువైపులా సీతాఫలాల దుకాణాల దర్శనమివ్వడం ఇక్కడ పరిపాటి. కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో దురుబిలి, గుణదతీలేసు, వాడపుట్టి, గొందిలోవ, కోటకొండ, ఈతమానుగూడా, ఆగంగూడ, తిత్తిరి, పులిపుట్టి, కీడవాయి, గొరడ, చాపరాయి బిన్నిడి, గుల్లంక తదితర గ్రామాల్లోని గిరిజన రైతులు సీతాఫలాల తోటలు పెంపకానికి మొగ్గుచూపుతున్నారు. సాంప్రదాయ పంటలకు వచ్చే ఆదాయంతో పోలిస్తే, కనీసస్థాయి పెట్టుబడితో సీతాఫలాల సాగుతో గిరిజన రైతులకు రూ. 50వేల నుంచి రూ. లక్ష వరకు అదనపు ఆదాయాన్ని సమకూర్చు కోవడం ద్వారా వారికి ఆర్థిక ఆసరాగా సీతాఫలాలు ఉంటున్నాయి

సీతా ఫలాలను విక్రయిస్తున్న గిరిజన మహిళలు

మహారాజశ్రీ సాలూరు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.ఎస్.నెం.165/2023

బిట్వీన్ :
అల్లు ప్రభాకర్ .....వాది
అండ్
బత్తుల సరస్వతి వగైరాలు .....ప్రతివాద్లు

D : ఓన సీతా మహాలక్ష్మి, భర్త మధు, 27 సం॥లు, నడుపూరు గ్రామం, పాలకొండ మండలం, (రూరల్) పార్వతీపురం మన్యం జిల్లా. 2వ ప్రతివాది

పై నెంబరు కేసులో ఇందలి వాది గారు 2వ ప్రతివాదిపై పై కోర్టులో కేసును దాఖలు చేసియున్నారు. పై నెంబరు కేసులోని ఇందలి 2వ ప్రతివాదికి తే 09-09-2025దీన వాయిదా అయి ఉన్నది. పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీరు **తే 09-09-2025దీన ఉదయం 10-30 గం॥లకు** మీరు గాని, మీ వలన ఆర్డరు పొందిన వారు గానీ, మీ తరుపున వకీలు గారు గానీ, పై కోర్టులో హాజరు అయి మీ తరుపున వాదన దాఖలు చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మాణం జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా:తే 09-09-2025ది.

గంట అప్పలనాయుడు
వాది తరుపు న్యాయవాది,
వెల్లంకివీధి, సాలూరు మున్సిపాల్టీ,
పార్వతీపురం మన్యం జిల్లా
సెల్ : 6305779887

సాలూరు
తే04-09-2025ది

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

ఉపాధ్యాయ దినోత్సవం

విజయనగరం,
పార్వతీపురం మన్యం జిల్లాలు

ప్రత్యేక అనుబంధం

శుక్రవారం 5-9-2025 8 పేజీలు

మార్గదర్శి.. సర్వేపల్లి

నేడు ఉపాధ్యాయ దినోత్సవం

సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. గొప్ప ఉపాధ్యాయుడిగా ప్రసిద్ధి చెందిన ఆయన పలు విశ్వవిద్యాలయాల్లో తత్వశాస్త్ర ఆచార్యులుగా పనిచేశారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా వ్యవహరించారు. తరగతి గదిలో ఆయన బోధిస్తున్నప్పుడు ఆ తరగతి విద్యార్థులతోపాటు ఇతర తరగతుల విద్యార్థులు సైతం వచ్చి పాఠాలు వినేవారు. తర్వాత కాలంలో సోవియట్ యూనియన్లో భారత్ రాయబారిగా, రెండుసార్లు ఉప రాష్ట్రపతిగా, 1962-67లో రాష్ట్రపతిగా వ్యవహరించారు. ఉన్నత పదవులను అలంకరించినా ఉపాధ్యాయుడిగానే ఆయన ఎక్కువ ప్రసిద్ధి (మిగతా..2లో)

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
Happy Teacher's Day
జి.వెంకటనాయుడు
Maths Asst., MPUP School,
ఆడిట్ కమిటీ మెంబర్ APUTF, VZM Dist.
వీరభద్రపురం, కొత్తవలస మండలం,
విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
వి.వేణుగోపాలరావు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
కొండగుంపాం, నెల్లిమర్ల మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
బాల బాలికలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ రేపటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు
HAPPY TEACHER'S DAY
శ్రీ లక్ష్మి గణపతి జూనియర్ కాలేజి
శ్రీ లక్ష్మి గణపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్
రెవెన్యూ కాలనీ, కె.ఎల్.పురం, విజయనగరం, సెల్ : 9491570714

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
HAPPY TEACHERS DAY
SRI SAI SARASWATHI COACHING CENTER
Old National School, Uda Colony, Vizianagaram
Contact : 7659032186, 7569303075
B. Sankar, M.Sc, B.Ed
Director

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
చుక్క తిరుపతి నాయుడు
ప్రధానోపాధ్యాయులు, MPP School,
మురపాక, గంట్యాడ మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
Recognised by govt.of Andhra Pradesh
LAKSHYA ENGLISH MEDIUM SCHOOL
HOSTEL FACILITY For Boys & Girls
IIT & NEET FOUNDATION
NURSERY to X th CLASS, (Integrated Curriculum)
E-KIDZ Nursery to U.K.G
Elite Programme
OLYMPIAD Programme
RAJAM
8096306563
9848841980
7893652153

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎం.నగేష్ కుమార్
ప్రధానోపాధ్యాయులు,
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
రామతీర్థం, నెల్లిమర్ల మండలం

సిద్ధాంతం త్రినాధరావు
ప్రధానోపాధ్యాయులు,
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
పారసాం, నెల్లిమర్ల మండలం

కె.పైడితల్లి
ప్రధానోపాధ్యాయులు,
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
సతివాడ, నెల్లిమర్ల మండలం

Happy Teacher's Day
శ్రేయోభిలాషి
నెల్లిమర్ల,
విజయనగరం జిల్లా

Happy Teacher's Day
శ్రేయోభిలాషి
గరివిడి,
విజయనగరం జిల్లా

ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
ప్రాథమిక పాఠశాల
గుర్ల, గుర్ల మండలం,
విజయనగరం జిల్లా

ప్రధానోపాధ్యాయులు
మరియు సిబ్బంది,
ప్రాథమిక పాఠశాల
తెట్టంగి, గుర్ల మండలం,
విజయనగరం జిల్లా

ఆర్.సంగంనాయుడు
ప్రధానోపాధ్యాయులు
మరియు సిబ్బంది,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
తెట్టంగి, గుర్ల మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
ఐ.గౌరి
ప్రధానోపాధ్యాయురాలు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
పెదబొండపల్లి, పార్వతీపురం మన్యం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
డి.విజయ కుమార్
ప్రధానోపాధ్యాయులు
స్కూల్ కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
ఎం.ఆర్.నగర్, పార్వతీపురం మన్యం జిల్లా

మార్గదర్శి.. సర్వేపల్లి

(మొదటి పేజీ తరువాయి)

పొందారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని గురువులను గౌరవించుకుంటున్నాం. 'దేశాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని నమ్మిన ఆయన గొప్ప తత్వవేత్త. భావితరానికి పునాది వేసే భవిత శిల్పులు ఉపాధ్యాయులని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తారని నమ్మిన మహనీయుడు. వ్యక్తిత్వ వికాసంతో బాలల్లో మానవతా విలువలను పెంపొందించడంలో, వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలకంగా ఉన్న గురువులకు మన సమాజం ప్రత్యేక స్థానాన్ని కల్పించింది. విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతులను వెలిగించే గురువులను సన్మానించుకోవడం మన కర్తవ్యం.

భావితరానికి పునాది వేసే భవిత శిల్పులు ఉపాధ్యాయులు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో కీలకపాత్ర పోషిస్తారు. ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థులను మలిచే తీరు వారి భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. వ్యక్తిత్వ వికాసంతో బాలల్లో మానవతా విలువలు పెంపొందించేందుకు బోధనా విధానమే కీలకం. అందుకే భారతదేశంలో గురువును సాక్షాత్తూ దేవుళ్లతో పోల్చి పూజించారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతులను వెలిగించే గురువులకు మనదేశంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. దానిలో భాగమే సెప్టెంబర్ 5న జరుపుకొనే ఉపాధ్యాయ దినోత్సవం.

'దేశాన్ని తీర్చిదిద్దే మేధావులు ఉపాధ్యాయులే' అని నమ్మే మంచి ఉపాధ్యాయులు, గొప్ప తత్వవేత్త, రాజకీయ నాయకుడు అయిన 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి నేడు. ఆయన స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి. మద్రాస్ ప్రెసిడెన్సీలోని తిరుత్తణిలో సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు సెప్టెంబర్ 5, 1888న రాధాకృష్ణన్ జన్మించారు. అతిసాధారణ బ్రాహ్మణ కుటుంబం. తండ్రి ఓ జమిందారు వద్ద చిన్న ఉద్యోగం. తిరుత్తణిలోని ప్రైమరీ బోర్డు హైస్కూల్‌లో 1893లో ప్రాథమిక విద్య ప్రారంభమైంది. చదువంటే ప్రాణంగా భావించిన రాధాకృష్ణన్ ఎన్ని కష్టాలు ఎదురైనా చదువు పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శించలేదు. పేద కుటుంబం కావడం వల్ల విద్యాభ్యాసం చాలావరకు ఉపకార వేతనాలపైనే కొనసాగింది. ప్రాథమిక విద్య ముగియగానే తిరుపతిలోని హెర్మన్స్‌బర్గ్ ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ స్కూల్లో ఉన్నత విద్య కొనసాగించారు. అనంతరం మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. 21 ఏళ్ల వయస్సులోనే మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో వేదాంత శాఖలో అసిస్టెంట్ లెక్చరర్‌గా పనిచేశారు. ఆ సమయంలోనే ఆయన భారతీయ తత్వశాస్త్రాలపై ఎన్నో రచనలు చేశారు. ఆయా రచనలు ఎందరినో ప్రభావితం చేశాయి. తత్వశాస్త్రంలో ఆయన ప్రతిభను గుర్తించిన మైసూరు విశ్వవిద్యాలయం వారు తమ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా నియమించారు. విద్యార్థులు ఆయన బోధనను ఎంతో శ్రద్ధతో వినేవారు. తర్వాత రవీంద్రనాథ్ ఠాగూర్ కోరిక మేరకు కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్య పదవిని చేపట్టాలని నిశ్చయించుకొన్నారు. తమ అధ్యాపకునికి వీడ్కోలు చెప్పడానికి వచ్చిన విద్యార్థులు రైల్వేస్టేషన్ దాకా రాధాకృష్ణన్‌ను జట్కాబండిపై ఎక్కించుకొని స్వయంగా బండిని లాక్కొని వెళ్లిన సంఘటన విద్యార్థులకు తమ గురువు రాధాకృష్ణన్‌పై గల ప్రేమ, గౌరవాన్ని తెలియజేస్తుంది. కోల్‌కత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా ఉన్నప్పుడు 'భారతీయ తత్వశాస్త్రం' అనే గ్రంథాన్ని రచించారు. ఇది అనేకమంది విదేశీ పండితుల ప్రశంసలు పొందింది. "మీరు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ తీసుకుంటే మీకు మరింత గొప్ప పేరొచ్చేది" అని ఒక మిత్రుడు అంటే, బదులుగా డాక్టర్ సర్వేపల్లి 'నేను ఆక్స్‌ఫర్డ్‌కు వెళితే అధ్యాపకుడిగానే వెళతాను, విద్యార్థిగా వెళ్లను'ని అన్నారు. అంతటి దేశభక్తి, స్వదేశీ విశ్వవిద్యాలయాల పట్ల అంత గౌరవం, ఆత్మాభిమానం. అలా అన్న ఆరేళ్ల తర్వాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆహ్వానంపై తత్వశాస్త్రంపై ఉపన్యాసాలిచ్చేందుకు వెళ్లారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా దేశాలలో ఉపన్యాసాలిచ్చి మాతృదేశానికి పేరుతెచ్చారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా 1931 నుంచి 1936 వరకూ పనిచేశారు. 1939లో పండిట్ మదన్ మోహన్ మాలవ్య కోరిక మేరకు బనారస్ హిందూ యూనివర్సిటీ ఛాన్సలర్‌గా 1948 జనవరి వరకూ పనిచేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత డాక్టర్ సర్వేపల్లి యునెస్కో ప్రతినిధిగా 1952 వరకూ పనిచేశారు. 1952లో భారతదేశ ప్రథమ ఉపరాష్ట్రపతిగా, తర్వాత దేశ రెండో రాష్ట్రపతిగా 1962 నుంచి 1967 వరకూ పనిచేసి మంచి రాజనీతిజ్ఞుడిగా పేరుపొందారు.

1962లో కొందరు మిత్రులు డాక్టర్ సర్వేపల్లి పుట్టినరోజు జరుపడానికి ఆయన దగ్గరకు వచ్చినపుడు ఆయన దానిని సున్నితంగా తిరస్కరిస్తూ 'నా పుట్టిన రోజు వేరుగా జరిపే బదులు దానిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపితే నేను ఎంతో గర్విస్తాను' అని చెప్పి ఉపాధ్యాయ వృత్తిపట్ల తన ప్రేమను చాటారు. 1962 నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి జన్మదినాన్ని ప్రభుత్వం అధికారికంగా దేశంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 'గురుపూజోత్సవం' పేరుతో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం సంప్రదాయంగా మారింది.

భారతీయ తత్వశాస్త్రాన్ని ఆంగ్లంలో విదేశాలకు పరిచయం చేసిన గొప్పవ్యక్తి డాక్టర్ సర్వేపల్లి. పుస్తకాలు కొనే ఖర్చు భరించలేక, ఉచితంగా లభించిన పుస్తకాలకు అనువుగా డిగ్రీలో తత్వ శాస్త్రాన్ని ఎంచుకొన్న ఆయన, అందులోనే అంతర్జాతీయ ఖ్యాతి పొందే రచనలు చేయడం విశేషం. కేవలం 20 ఏళ్ల వయసులో ఎంఎ డిగ్రీ కోసం ఆయన రాసిన పరిశోధనాత్మక వ్యాసం "ది ఎథిక్స్ ఆఫ్ ద వేదాంత అండ్ ఇట్స్ మెటాఫిజికల్ ప్రిసపోజిషన్స్" పుస్తకంగా వెలువడింది. మైసూరు విశ్వవిద్యాలయంలో ఉండగా తొలిపుస్తకం 'ద ఫిలాసఫీ ఆఫ్ రవీంద్రనాథ్ ఠాగూర్' రాశారు. దేశీయ, అంతర్జాతీయ పత్రికలల్లో ఎన్నో వ్యాసాలు రాశారు. ఉపనిషత్తులు, భగవద్గీత వంటి భారతీయ వేదాంత, తత్వగ్రంథాల సారాంశాన్ని ఆంగ్లంలో పరిచయం చేస్తూ రచనలు చేశారు. ఆయన రాసిన 'ద రీజిన్ ఆఫ్ రెలీజియన్ ఇన్ కాంటెంపరరీ ఫిలాసఫీ', 'యాన్ ఐడియలిస్టిక్ వ్యూ ఆఫ్ లైఫ్', ది ఫిలాసఫీ ఆఫ్ ఉపనిషద్స్', 'ఈస్టర్న్ రెలీజియన్ అండ్ వెస్ట్రన్ థాట్స్', ' ద దమ్మపద', 'రికవరీ ఆఫ్ ఫైత్' పుస్తకాలు అంతర్జాతీయంగా పేరొందాయి.

మనదేశ అత్యున్నత పురస్కారమైన 'భారతరత్న'తో సహా ప్రతిష్టాత్మకమైన 'నైట్‌హుడ్', 'ఆర్డర్ ఆఫ్ మెరిట్', 'జర్మన్ పీస్‌ప్రైజ్', 'టెంపుల్‌టన్ ప్రైజ్' వంటి అవార్డులు ఎన్నో అందుకున్నారు. బహుమతిగా వచ్చే సొమ్మును సైతం విద్యావ్యాప్తికే అందించడం విశేషం. అలా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో డాక్టర్ సర్వేపల్లి పేరిట ఉపకారవేతనాన్ని ఇప్పటికీ ఇస్తున్నారు. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు తనకు లభించే వేతనంలో కేవలం రూ.2500 మాత్రమే తీసుకొని మిగిలిన సొమ్మును ప్రధాని విపత్తు నిధికి విరాళమిచ్చేవారు. డాక్టర్ కె.ఎం.మున్షీతో కలిసి 'భారతీయ విద్యాభవన్'ను స్థాపించారు. మానవ జీవితంలో మంచిని పెంచాలని, ఉత్తమ సమాజాన్ని రూపొందించాలని, మతాన్ని సరిగా అర్థం చేసుకోవాలని బోధించారు. మానవుల్లో మమతానురాగాలను పెంచే దిశగా ప్రపంచం కృషిచేయాలన్నారు. అహింసా విధానాన్ని అనుసరించడం ద్వారా ప్రపంచ దేశాలలో శాంతిని పెంచవచ్చునన్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కీర్తి వైభవాలకు మరొక తార్కాణం అనన్యసామాన్యమైనది. అనితర సాధ్యమైనది. యావత్ ప్రపంచంలో ఏ శాస్త్రజ్ఞునికీ, ఏ మహామేధావికీ, ఏ తత్వవేత్తకూ, ఏ రాజనీతిజ్ఞునికీ దక్కని అరుదైన గౌరవం సర్వేపల్లికి దక్కింది. ప్రపంచ దేశాలలో ప్రసిద్ధి చెందిన 152 విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించడం ఆయన ప్రజ్ఞాప్రతిభా విశేషాలకు ప్రతీకలు.

రాజ్యసభ అధ్యక్షులుగా డాక్టర్ సర్వేపల్లి సభను నిర్వహించిన తీరు రాజకీయ నాయకుల మన్ననలను పొందింది. సభామర్యాదలకు గానీ, అధ్యక్ష స్థాన గౌరవాలకు ఏమాత్రమూ భంగం వాటిల్లకుండా సభ్యుల కోపతాపాలకు, ఆవేశపూరిత ప్రవర్తనలకు అవకాశం కల్పించకుండా, హాస్యపు చెణుకులతో మృదువైన మందలింపులతో సభా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది 'పార్లమెంటేరియన్ల' ప్రశంసలు పొందారు. దేశాధ్యక్షునిగా తనదైన ముద్రవేశారు. అవసరమైనప్పుడు ప్రభుత్వ విధానాలను అతినిశితంగా, తీవ్రంగా విమర్శించడంలో వెనుకాడలేదు. పేరుకుపోతున్న అవినీతిని, జాతీయ వనరుల దుర్వినియోగాన్ని అభిశంసించారు. 1967 లో పదవీ విరమణచేసి శేష జీవితాన్ని మద్రాస్‌లో గడిపారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1975 ఏప్రిల్ 17న తుదిశ్వాస విడిచారు.

విద్యా, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక క్షేత్రాలలో డాక్టర్ సర్వేపల్లి పోషించిన పాత్ర దేశానికే ఒక చుక్కాని వంటిది. మహా మనీషి, మహోన్నతుడు, మహామహోపాధ్యాయుని జన్మదినమైన సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినంగా పరిగణించడం అత్యంత సమంజసం. అదే ఆయనకు వినమ్రంగా మనం అర్పించే నివాళి.

ఉపాధ్యాయుడు సమాజాన్ని అర్థం చేసుకోవాలి

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పినట్లు జాతిని తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులు. నేడు మారుతున్న కాలానికి అణుగుణంగా ఉపాధ్యాయలోకం సమాజాన్ని అర్థంచేసుకోవాలి. తదనుగుణంగా తను కూడా చైతన్యం పొందాలి. ఉపాధ్యాయుడంటే ఉత్త పాఠం చెప్పేవాడుకాదు. మార్పునకు అతడొక ప్రయోగశాల. సమాజ మార్పునకు ఉపాధ్యాయుడే కీలకం. అందుకే అతను వేసే ప్రతి అడుగు, ప్రతిచూపు, అతని ఆలోచనలధారలను సమాజం గమనిస్తూ ఉంటుంది. ఆచరించేందుకు ప్రయత్నం చేస్తుంది. ఆధిపత్య భావజాల సంస్కృతి హెచ్చుమీరిన ఈ రోజుల్లో నేడు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే బడుగు బలహీన వర్గాల బాలలకు సమాజం పట్ల ఖచ్చితమైన అభిప్రాయాలు ఉండేట్లు బోధన సాగాలి. మంచి పౌరులుగా ఎదిగేందుకు మనం కృషిచేయాలి. నేటి సామాజిక పరిస్థితులను గమనించి ఉపాధ్యాయ వృత్తిని ప్రేమలో ముంచి తీయకపోతే బడులే మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. కేవలం ఉద్యోగవృత్తి మీదనే ప్రేమకాదు పిల్లల మీద, తరగతి గదిమీద, పాఠశాల మీద అట్టడుగున ఉన్న అణగారిన వర్గాలమీద ప్రేమ ఉండాలి. అలా లేకపోతే ఉపాధ్యాయుని ఉనికి కూడా భంగమే. బెత్తం పట్టుకోవడమంటే ఉపాధ్యాయుని అపజయానికి ప్రతీక. నేటి కాలంలో చదువుచెప్పటం అంటే ఒకపొరపైకి మరొక పొరను ఎక్కించడంలాంటిది. మన సమాజం ఆర్థిక, సామాజిక అసమానత పొరలతో నిండిఉంది. చదువుంటేనే సమాజాన్ని చైతన్యపరిచేది. మారుతున్న కాలంతోపాటు ఉపాధ్యాయుడూ మారాలి. అసలు మారుతున్నకాలాన్ని, విధానాలను అంచనా వేయలేనివాడు భూత, భవిష్యత్ కాలాన్ని ఊహించలేడు. ప్రపంచీకరణ నేపథ్యంలో విద్య అంగడి సరుకుగా మారిన నేటి తరుణంలో విద్యావ్యవస్థలో విచ్ఛిన్నకర ధోరణులు ప్రవేశించాయి.

పాఠశాలల్లో గ్రంథాలయాలు, ఆట స్థలాలు, ప్రయోగశాలలు, తరగతి గదులు ఉంటేనే ఉపాధ్యాయుడు తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలుగుతాడు. సరైన వసతులు కల్పించకుండా విద్యాప్రమాణాల పతనానికి ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరిగాదు. ఇప్పటికే దిగజారిపోయిన విద్యాప్రమాణాలపై ప్రభుత్వాలు దృష్టిపెట్టకపోతే టీచర్లను మొక్కుబడిగా సత్కరించే రోజుగానే ఉపాధ్యాయ దినోత్సవం మిగిలిపోయే ప్రమాదం ఉందని పాలకవర్గాలు గుర్తుంచుకోవాలి.

జాతీయ విద్యా విధానం - సమస్యలు, ప్రత్యామ్నాయాలు

కెఎస్ లక్ష్మణరావు
మాజీ ఎమ్మెల్సీ

నూతన విద్యా విధానం- 2020 విద్యా వ్యాపారం రద్దు కోసం ఎటువంటి ప్రతిపాదనా చేయలేదు. ఆపైన ప్రభుత్వ విధులను ప్రైవేటు యాజమాన్యాలకు దారాదత్తం చేసే ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానాలను విస్తరించాలని ప్రతిపాదిస్తుంది. కార్పొరేట్ పెట్టుబడులను, విదేశీ పెట్టుబడులను విద్యారంగంలోకి ఆకర్షించాలని, విశ్వవిద్యాలయాలు తమ నిధులను తామే సమకూర్చుకోవాలని, అందుకోసం విద్యార్థుల ఫీజులు పెంచాలని నూతన విద్యా విధానం ప్రతిపాదిస్తుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలి. విద్యారంగంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామి విధానాలను రద్దు చేయాలి. విద్యను వ్యాపారానికి దూరంగా ప్రభుత్వ రంగంలో విస్తరించాలి.

విద్యకు నిధులు కేటాయింపు

విద్యారంగానికి జిడిపిలో ఆరు శాతం కేటాయిస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలి వ్యక్తులు, కుటుంబాలు చేసే ప్రైవేట్ ఖర్చులు ఇందులో గణించరాదు. కేంద్ర బడ్జెట్లో కనీసం 10శాతం బడ్జెట్ కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాశాఖ ద్వారా కనీసం 20శాతం, సంక్షేమ శాఖ ద్వారా కనీసం 10శాతం బడ్జెట్ కేటాయించాలి ప్రభుత్వం నిధులను ప్రభుత్వ సంస్థల ద్వారానే ఖర్చు చేయాలి. కేజీ నుండి పీజీ పరిశోధన స్థాయి వరకు ఉచిత విద్య అందించాలి.

విద్యాహక్కు

నూతన విద్యా విధానం రాజ్యాంగపరంగా విద్య హక్కును 6-14 సంవత్సరాల వయో పరిమితి నుంచి 3- 18 సంవత్సరాల వయోపరిమితికి విస్తరించే ప్రతిపాదన చేయలేదు. విద్యా హక్కు చట్టాన్ని సెకండరీ విద్యకు విస్తరించడం గురించి మాత్రమే ప్రతిపాదించింది. 18వ యేట వరకు విద్యను బాలల ప్రాథమిక హక్కుగా గుర్తించాలి. ఆ మేరకు రాజ్యాంగంలో 21 అధికరాన్ని సవరించాలి. పూర్వ ప్రాథమిక విద్య, ఎలిమెంటరీ విద్య, సెకండరీ విద్య, హయ్యర్ సెకండరీ విద్య, ఉచితంగా కామన్ స్కూల్ విధానం ద్వారా సమాన ప్రమాణాలతో అందరికీ అందించాలి. పదో తరగతి తర్వాత ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ, ఒకేషనల్ కోర్సుల్లో ఏదో ఒక దానిలో విద్యార్థి చదువు కొనసాగించేటట్లు చూడాలి.

ప్రీ ప్రైమరీ విద్య

నూతన విద్యా విధానంలో ప్రతిపాదించినట్లు అంగన్వాడీల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడం సాధ్యమయ్యే విషయం కాదు. అంగన్వాడీలు అందుకు స్థాపించబడలేదు. అంగన్వాడీలను పాఠశాల ఆవరణలోకి మార్చినా వచ్చే ప్రయోజనం స్వల్పమే. అంతేకాకుండా పూర్వ ప్రాథమిక వయోపరిమితిని 3- 5 సంవత్సరాలు అనికాక 4- 5 సంవత్సరాల పేర్కొనడం నూతన విద్యా విధానం-2020లో ఉన్న మరొక సమస్య. 3-5 సంవత్సరాల వయోపరిమితి బాలలకు ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్య అందించడానికి పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుని పర్యవేక్షణ కింద నడిచే శిశు సంరక్షణ మరియు విద్యాకేంద్రాలే (ఇసిసిఇ) సరైనవి. అందుకని 3- 5 వయోపరిమితిని బాలలకు తగిన వాస్తవీకరణ చట్టం ద్వారా విద్య, ఆహార, సంరక్షణ హక్కులు గ్యారంటీ చేయాలి.

ప్రైమరీ విద్య : తక్కువ మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలని, విలీనం చేయాలని నూతన విద్యా విధానం-2020 చేసిన ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి. వందశాతం నమోదు, వంద శాతం నిలుపుదలకు అవసరమైన విద్యార్థి మద్దతు చర్యలను ముందుగా తీసుకోవాలి. చట్టాలను ఉల్లంఘిస్తున్న ప్రైవేటు పాఠశాలలను సందర్భాన్ని బట్టి మూసివేయడం గాని, స్వాధీనం చేసుకోవడంగాని చేయాలి. ఈ రెండు చర్యలు తరువాత మాత్రమే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల నికర నమోదుపై సరైన అంచనాలకు రావడం సాధ్యమవుతుందనే విషయం గుర్తించాలి. 1, 3, 5 కిలోమీటర్ల కనిష్ట దూర నిబంధనలను తప్పక పాటించాలి. అటువంటి హామీని నూతన విద్యా విధానం-2020 ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీ కాలనీల పాఠశాలల విషయంలో, రహదారుల సమస్య ఉన్న సందర్భాల్లోనూ మినహాయింపులు కొనసాగించాలి. ప్రాథమిక పాఠశాలలో మెరుగైన విద్యా ప్రమాణాల కోసం 20:1 విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిని అమలుచేయాలి. నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలు మూసివేత, విద్యార్థి మద్దతు చర్యల ద్వారా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో నమోదు పెరగడం, 20 :1 ద్వారా ఉపాధ్యాయులు పెరిగితే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు అనే పరిస్థితి ఏర్పడగలదు. అంతేగాని తరగతికి ఒక ఉపాధ్యాయుని కోసం పాఠశాలలను విలీనం చేయడం సరైన పరిష్కారం కాదు.

(మిగతా.. 6లో)

సర్వేపల్లి స్ఫూర్తితో విద్యాభివృద్ధికి కృషి

జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యంనాయుడు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో విద్యాభివృద్ధికి కృషి చేయాలని డిఇఒ యు.మాణిక్యంనాయుడు తెలిపారు. టీచర్స్‌డే ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. విశేషాలు ఆయన మాటల్లోనే...

' ఉపాధ్యాయులందరికీ టీచర్స్‌డే శుభాకాంక్షలు. ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, జాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన మన దేశ రెండో రాష్ట్రపతి, మేధావి, విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించింది. ప్రతి యేటా సెప్టెంబర్ 5న గురువులను గౌరవించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ నేపథ్యంలో గురువు గొప్పదనం, ఉపాధ్యాయ దినోత్సవం విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ప్రతి ఒక్కరి జీవితంలో గురువు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాడు. ఉపాధ్యాయులు విద్యార్థుల తప్పులను సరిదిద్ది వారి జీవితాలను సన్మార్గంలో నడిపిస్తారు. అందుకే ఉపాధ్యాయులకు ఒక రోజు కేటాయించారు. ఆ రోజే ఉపాధ్యాయ దినోత్సవం. మన దేశంలో ప్రతి ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు ప్రతి జీవితంలో ఉపాధ్యాయుల ప్రాముఖ్యతకు అంకితం చేశారు. సర్వేపల్లి రాధాకష్ణ జన్మదినం సందర్భంగా జరిగే ఉపాద్యాయ దినోత్సవం జరుపుకోవడం అంటే ఉపాధ్యాయుల బాధ్యతను గుర్తుకు తెస్తూ మరింత పట్టుదలతో,అంకిత భావంతో పని చేయాలని గుర్తుకు తెచ్చే రోజు ఇది. జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలి. అప్పుడే ఈ రోజుకు ప్రాధాన్యత ఉంటుంది. అటువంటి స్ఫూర్తితో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడూ పని చేయాలి. విజయనగరం జిల్లాలో ఎక్కువగా వెనుకబడిన కులాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. పేదలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దినపుడు నిజమైన ఉపాధ్యాయుడుగా గుర్తింపు ఉంటుంది. జిల్లాలో విద్యార్థులకు అన్ని వసతులు, కార్పొరేట్ స్థాయిలో పాఠశాల భవనాలు, వసతులను ప్రభుత్వం కల్పిస్తోంది. మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి ప్రభుత్వం పేదలకు ప్రభుత్వ విద్యను అందించే ప్రయత్నం చేస్తున్నది. ఇటువంటి సమయంలో జిల్లాలో విద్యారంగాన్ని, నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందించడం మన బాధ్యతగా గుర్తించి మరింతగా కృషి చేయాలి. గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధన కోసం ఈవిద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ప్రత్యేక తరగతులు,వెనుకబడిన విద్యార్థులు మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ఉపాధ్యాయులంటే సమాజానికి మార్గనిర్దేశకులు అనే నానుడిని మరోసారి నిలబెట్టే విధంగా సర్వేపల్లి స్ఫూర్తితో ఉపాధ్యాయులంతా విద్యాభివృద్ధికి కృషి చేయాలి.

అంకిత భావంతో పనిచేయాలి

ఇంటర్ విద్యాశాఖ అధికారి తవిటినాయుడు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఉపాధ్యాయులంతా సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో అంకిత భావంతో పనిచేయాలని ఇంటర్ విద్యాశాఖ అధికారి ఎస్. తవిటినాయుడు అన్నారు. టీచర్స్‌డే సందర్భంగా ప్రజాశక్తికి ఇంటర్వ్యూ ఇచ్చారు. విశేషాలు ఆయన మాటల్లో..

'ఉపాధ్యాయులందరికీ టీచర్స్‌డే శుభాకాంక్షలు. ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు ఆయనే రుషి.. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు.. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు.. ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజం అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చింది. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతు ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దల-మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు. ఉపాధ్యాయుడు మన చేతులు పట్టుకుని, మన తప్పులను సరిదిద్ది, మనల్ని మంచి పౌరులుగా మార్చే తత్వవేత్త, మార్గదర్శకుడు. జీవితంలో ఉపాధ్యాయుని సహకారం ఎన్ని కోట్లు పెట్టినా కొనలేని. ప్రతి ఒక్కరి జీవితంలో ఏ సమయంలోనైనా మార్గదర్శక పాత్రను పోషించిన వారి పట్ల గౌరవం చూపించే రోజు ఉపాధ్యాయ దినోత్సవం. ఉపాధ్యాయులు అంకిత భావంతో, క్రమశిక్షణతో విద్యను బోధించినప్పుడు సమాజానికి ఉపయోగపడే మనుషులు తయారు కావడానికి ఆస్కారం ఉంటుంది. అటువంటి పాత్ర ఉపాధ్యాయులు పోషించాలి. జిల్లాలో ఇంటర్ విద్యలో మెరుగైన ఫలితాలు సాధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి. మారుతున్న కాలానుగుణంగా విద్యావిధానంలో వస్తున్న మార్పుకు అనుగుణంగా బోధించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి. జిల్లాలో ఇంటర్ నుంచి పోటీ పరీక్షలకు కావలసిన బోధన కూడా ఈ ఏడాది నుంచి అందిస్తున్నారు. సద్వినియోగం అయ్యే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి. సమాజం గురువుకు ఇచిన స్థానాన్ని నిలబెట్టుకునే విధంగా ఉపాధ్యాయ దినోత్సవం స్ఫూర్తితో ప్రతిజ్ఞ పూని, జిల్లాలో ఇంటర్ విద్యాభివృద్ధిలో, మెరుగైన ఫలితాలు సాధనలో భాగంగా ఉండాలి.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
డి.స్వర్ణలత, LFL HM
డి.శ్రీనువాసరావు, SGT
పి.పాప, SGT
ఎం.రామినాయుడు, SGT
కె.విజయ, SGT
మరియు సిబ్బంది
ఎంపిపి రెగ్యులర్ స్కూల్
కురాకులవీధి, వీరఘట్టం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
Happy Teacher's Day
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
కె.పి.నాగమణి
ప్రధానోపాధ్యాయులు
జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల
వీరఘట్టం, వీరఘట్టం మండలం, పార్వతీపుర మన్యం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

శ్రీ గాయత్రి స్కూల్ & జూనియర్ కళాశాల
వీరఘట్టం
కె.సింహాచలం ప్రిన్సిపాల్
లోకేష్ కరస్పాండెంట్
మరియు సిబ్బంది

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
పౌండేషన్ పాఠశాల
కిమ్మి, వీరఘట్టం
కొండపల్లి గౌరునాయుడు
ప్రధానోపాధ్యాయులు
మరియు సిబ్బంది

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
HAPPY TEACHER'S DAY
మండల మురళీ
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
నడిమికెల్ల, వీరఘట్టం మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
కె.గోవిందరావు
ప్రధానోపాధ్యాయులు, ఎం.పి.పి.స్కూల్, యు.వెంకంపేట
ఎస్.రాజ్యలక్ష్మి
ప్రధానోపాధ్యాయులు, జెడ్.పి.హెచ్ స్కూల్, తలవరం
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, వీరఘట్టం మండలం

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
గురుబ్రహ్మ స్కూల్
నడుకూరు, వీరఘట్టం
సెల్ : 9440434704
ఎల్‌కెజి నుండి 8వ తరగతి వరకు
తెర్లి సింహాచలం
ప్రధానోపాధ్యాయులు
మరియు సిబ్బంది

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
జి.సింహాచలం ప్రధానోపాధ్యాయులు
బి.అప్పలనాయుడు SGT
ఎం.సునీల్ SGT
బి.వాసుదేవరావు SGT
మరియు సిబ్బంది - మోడల్ ప్రైమరీ పాఠశాల
కిమ్మి, వీరఘట్టం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
Happy Teacher's Day
బొడ్డాన రామారావు
ప్రధానోపాధ్యాయులు
ఎం.ధనుంజయనాయుడు SA, ఇంగ్లీష్
వి.సూర్యనారాయణ SA, SS
టి.గౌరీశ్వరి SA, Maths
ఎస్.రవికుమార్ SA, Hindi
పి.శ్రీదేవి SA, PS
ఎ.చంద్రమోహన్ SA, తెలుగు
ఎం.తిరుపతిరావు SA, PE
జంపు ఉమామహేశ్వరి SA, క్లస్టర్ హిందీ
మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
కంబరవలస, వీరఘట్టం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
HAPPY Teacher's DAY
ఎస్.కామేశ్వరి
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
జరజాపుపేట, నెల్లిమర్ల మండలం


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
Happy Teacher's Day
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది
జెడ్.పి.హైస్కూల్, రామవరం,
గంట్యాడ మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
మీసాల వెంకటేశ్వరరావు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - ప్రభుత్వ ఉన్నత పాఠశాల
గజపతినగరం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
పి.పద్మాదేవి
ప్రధానోపాధ్యాయులు
HAPPY Teacher's DAY
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
సారిపల్లి, నెల్లిమర్ల మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
Happy Teacher's Day
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - ఎం.పి.పి.స్కూల్
కునాయవలస, తెర్లాం మండలం, విజయనగరం జిల్లా


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
Happy Teacher's Day
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
మండల ప్రజా పరిషత్ స్కూల్
పోలీస్ స్టేషన్ రోడ్, రాజాం

HAPPY TEACHER'S DAY
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం
మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
తోండ్రంగి, గరివిడి మండలం, విజయనగరం జిల్లా


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
జె.రాము ప్రధానోపాధ్యాయులు
ఎ.అప్పలనాయుడు టీచర్
ఎస్.వెంకట రమణ టీచర్
బి.ఉమామహేశ్వరరావు టీచర్
ఎస్.సత్యన్నారాయణ టీచర్
మరియు సిబ్బంది
MODEL PRIMARY SCHOOL
Locharla, Therlam (M), Vizianagaram (Dt)


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
Happy Teacher's Day
బాల బాలికలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ రేపటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు
ఎన్.టి.వి.గురుమూర్తి
ప్రధానోపాధ్యాయులు
మరియు సిబ్బంది, ప్రాథమిక పాఠశాల
పోలాయవలస, గుర్ల మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
జి.శ్రీనివాసరావు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
బందలుప్పి, పార్వతీపురం మన్యం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
జి.సంజీవరావు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
కలవచర్ల, గుర్ల మండలం, విజయనగరం జిల్లా


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
Happy Teacher's Day
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
తాళ్ళబురిడి, పార్వతీపురం మన్యం జిల్లా
జి.అరుంధతి
ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
కొనేటి సుజాత
ప్రధానోపాధ్యాయురాలు
ఎం.పి.యు.పి స్కూల్
నరవ, గంట్యాడ మండలం


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
HAPPY TEACHER'S DAY
ప్రభాకర్ స్కూల్
గాయత్రీ కాలనీ, రాజాం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

సిహెచ్.రమేష్ కుమార్
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల
పురిటిపెంట, గజపతినగరం మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

బాల బాలికలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ రేపటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు

శాంతేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు,
MPP School, పెనసాం, గంట్యాడ మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

పెంట రామక్రిష్ణ
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ - ఎన్.ములగ
పార్వతీపురం మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

బాల బాలికలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ రేపటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు

ఎస్.భానుప్రకాష్
మండల విద్యాశాఖాధికారి, గుర్ల
మరియు సిబ్బంది
మండల విద్యాశాఖ కార్యాలయం,
గుర్ల మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

బాల బాలికలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ రేపటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు

HAPPY Teacher's DAY

కె.కస్తూరి
ప్రధానోపాధ్యాయులు (FAC)
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
అలుగోలు, నెల్లిమర్ల మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

బాల బాలికలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ రేపటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు

బేతా మహాలక్ష్మి
ప్రధానోపాధ్యాయురాలు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
మొయిద, నెల్లిమర్ల మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

చలుమూరి రమేష్
ప్రధానోపాధ్యాయులు,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
గొడియాడ, గంట్యాడ మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

HAPPY Teacher's DAY

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

డి.రమణమ్మ
ప్రధానోపాధ్యాయురాలు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
మదనాపురం, గంట్యాడ మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

Happy Teacher's Day

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

పి.నాగరత్నం ప్రధానోపాధ్యాయులు
కె.ఏసుబాబు ఉపాధ్యాయులు
మరియు సిబ్బంది - ప్రాథమిక పాఠశాల
కిర్తిబత్తి, గంట్యాడ మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

ఎ.లక్ష్మి ప్రధానోపాధ్యాయురాలు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
బూడిపేట, గంట్యాడ మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

Happy Teacher's Day

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ హై స్కూల్
బొద్దాం, రాజాం మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

Teacher's Day

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

శ్రేయోభిలాషి
గంట్యాడ మండలం,
విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

బాల బాలికలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ రేపటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు

ఎం.జి. విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు,
ZPH School, లక్కిడాం, గంట్యాడ మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

learn to serve | Education with values

IRIS ENGLISH MEDIUM SCHOOL

For all Competative centre.
NURSERY to X std;
opposite Fire Station Bobbili,
Mobile: 9640659557
IIT, NTSE, Navodaya, Sainik School
All Round presentations & Innovative thoughts
Sri V. Vijaykumar Sarma, Director
Mrs. R. Vasantha Kumari, Correspondent
IRIS High School Bobbili

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

Happy Teacher's Day

ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
DR DVM MPL హైస్కూల్
బెలగాం - పార్వతీపురం
వి.శ్రీధర్
ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

HAPPY TEACHERS DAY

జి.శారద
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల
నెల్లిమర్ల, విజయనగరం జిల్లా

అంకితభావంతో విద్యా బోధన

ప్రజాశక్తి- పార్వతీపురం టౌన్

ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయులు అంకిత భావంతో బోధనలు అందిస్తున్నారు. ప్రతి ఏటా టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో శత శాతానికి దగ్గరగా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాం. అందుకు ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతమైన బోధనలు విద్యార్థులకు అందించడం ద్వారానే ఈ ఘనత సాధ్యపడుతుంది. ఈ ఏడాది టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో 92 శాతం ఉత్తీర్ణత సాధిస్తూ బి.శ్రావణి 577 మార్కులను, ఎం.సిరిచందన 569 మార్కులను సాధించి ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. 500 పైబడి మార్కులను 18 మంది విద్యార్థులు సాధించారు. ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్షలలో కూడా ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నాం. నెలకు 9సార్లు ఇతర గ్రామాల నుంచి వస్తున్న విద్యార్థుల ఇంటికి వెళ్లి పరిశీలించి, తమ తల్లిదండ్రులు విద్యార్థులను చదివించేలా మోటివేషన్ చేస్తున్నాం. విద్యార్థులను ఎబిసిడిలు గ్రేడ్లుగా విభజించి సి-గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, ఎ,బి గ్రేడ్ల విద్యార్థులతో కలిపేలా ప్రయత్నం చేస్తున్నాం. ప్రతి ఒక ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు బోధనలు చేయడం ద్వారా ప్రభుత్వ బడులు బలోపేతానికి గట్టి కృషి జరుగుతుంది.

గంటేడ శ్రీనివాసరావు,
ప్రధానోపాధ్యాయులు,
జెడ్‌పి హైస్కూల్, బందలుప్పి.

సర్వేపల్లి ఆదర్శంగా విద్యాబోధనలు

ప్రజాశక్తి - పార్వతీపురం

గురువులకు ఆదర్శ ప్రాయుడైన సర్వేపల్లి రాధాకృష్ణ బాటలో విద్యా బోధనలను చేయాలి. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అంకిత భావంతో చేసిన ఉచిత విద్య బోధనల వల్ల పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారు. వార్షిక కార్యాచరణ ప్రణాళికతో పాఠ్యాంశాలు పూర్తిచేసి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు కనబరుస్తున్నాం. ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్లి ఇంటి వద్ద చదువుతున్నారో లేదోనని పర్యవేక్షణ చేస్తూ, స్టడీ అవర్స్ నిర్వహిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యాబోధన అందిస్తున్నాం.

పెంట రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు,
జెడ్‌పి హైస్కూల్, కె.మురగ

టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో శత శాతం

ప్రజాశక్తి- పార్వతీపురం టౌన్

మండలంలోని తాళ్లబురిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఈ ఏడాది శత శాతం ఫలితాలు సాధించారు. డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణ స్ఫూర్తితో ఉపాధ్యాయులంతా అంకితభావంతో విద్యాబోధనలు చేస్తున్నారు. అందువల్లే పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించగలుగుతున్నాం. పాఠ్యాంశాలు ప్రణాళికాయుతంగా, ముందస్తుగా పూర్తి చేసుకుని, ప్రతిరోజు స్టడీ అవర్స్ నిర్వహించడం, పిల్లలకు చదువుపై శ్రద్ధ వహించేలా కృషి చేస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి తమ పిల్లలు ఇంటి వద్ద చదివించేలా వారిని అవగాహన పరుస్తున్నాం. ప్రైవేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసుకోకుండా ప్రభుత్వ బడుల్లోనే ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తున్నారు. అందుకు సర్వేపల్లి రాధాకృష్ణే స్ఫూర్తి.

జి.అరుంధతి,
ప్రధానోపాధ్యాయులు,
జెడ్‌పి హైస్కూల్, తాళ్లబురిడి.

ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దా

ప్రజాశక్తి- పార్వతీపురం టౌన్

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో మున్సిపల్ కెపిఎం హైస్కూల్‌ను ఆదర్శ పాఠశాలగా గుర్తింపును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. గత ఐదేళ్లుగా మున్సిపల్ పరిధిలో ఉన్న కెపిఎం హైస్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులు చేరికలు గణనీయంగా పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రస్తుతం 691మంది చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ విద్యా బోధనలకు ధీటుగా బోధనలు అందిస్తున్నాం. ఈ ఏడాది విద్యా సంవత్సరంలో తమ పాఠశాల నుంచి 147 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయగా 586 అత్యధిక మార్కులను సాధించడమే కాకుండా 58 మంది విద్యార్థులు 500మార్కులు పైబడి సాంధిం చారు. 96శాతం ఉత్తీర్ణత సాధించాం. గత ఐదేళ్లుగా టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత దగ్గరగా సాధిస్తూనే ట్రిబుల్ ఐటీలు, ఎన్ఎంఎంఎస్ సీట్లు సాధిస్తున్నాం. ఈ ఏడాది ఏడుగురికి ట్రిపుల్ ఐటీ, ఎన్ఎంఎంఎస్ లో 8 మంది సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంగా నిలిచాం. ఎన్ఎంఎంఎస్ పరీక్షలు రాసే విద్యార్థులకు బయట నుంచి ప్రత్యేకంగా అందులో నిష్ణాతులైన ఒక ఉపాధ్యాయ మిత్రుడు తో పాటు తాము ప్రత్యేక బోధనలు అందించడం ద్వారానే ఈ ఘనత సాధించగలు గుతున్నాం. పోటీ పరీక్షలకు ప్రత్యేక తర్ఫీదుకై ఆన్లైన్ వెబ్ స్క్రీన్ ద్వారా బోధనలు కూడా అందుతున్నాయి. జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యా యునిగా గుర్తించి పలుమార్లు ప్రశంసలు అందుకోవడమే కాకుండా ఈ ఏడాది రాష్ట్ర ఉత్తమ ప్రధానోపా ధ్యాయులుగా ఎంపికకై తమ పేరును ప్రతిపాదనలు చేయడం చాలా సంతోషిస్తున్నా ను. తమ సహ ఉపాధ్యాయులు అన్ని విధాలా సహకారంతో ఇంతటి ఘనత సాధించగలు గుతున్నాం. అందుకు ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలుపుకుంటున్నాను.

ఎర్ర అప్పలనాయుడు, ప్రధానోపాధ్యాయులు,
మున్సిపల్ కెపిఎం హైస్కూల్, పార్వతీపురం.

ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు ఉండాలి

ప్రజాశక్తి- పార్వతీపురం టౌన్

ప్రతి ఉపాధ్యాయుడు సమాజంలో మంచి గుర్తింపు ఉండాలి. గౌరప్రదమైన ఉపాధ్యాయులు వృత్తిలో అంకితభావం కలిగి ఉంటే విద్యార్థుల తల్లిదండ్రులు తమతో మంచి తత్సంబంధాలు ఏర్పడతాయి. దీనివల్ల ఉపాధ్యాయ బోధనలో విద్యార్థులు నిమగ్నమై వినడం ద్వారా వారి భవిష్యత్తు బంగారు బాటవుతుంది. తమ హైస్కూల్లో 46 మంది విద్యార్థులకు గానూ 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు 92 మంది హాజరు కాగా, 88మంది ఉత్తీర్ణత అయ్యారు. తమ పాఠశాల విద్యార్థిని కుసుమంతి 579 మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీకి కూడా ఎంపికైంది. పాఠ్యాంశాలు ప్రణాళికలో సరికొత్త ఉపాధ్యాయుల కరదీపికను అనుసరించి బోధనలు చేయడం ద్వారా విద్యార్థులు మానసిక ఉల్లాసంతో బోధనలు అందుకుంటున్నారు. తమ పాఠశాలలో సిడబ్ల్యూఎస్ఎన్‌లో వికలాంగులు తరగతుల నిర్వహించే అనుమతులు పొందడం వారికి ఎంతో మేలు జరుగుతుంది. వికలాంగులు కనీసం పదో తరగతి వరకు పాస్ అయితే వారికి తగ్గ ఉపాధి కలిగి వాళ్ల కాళ్లపై నిలబడే అవకాశం కలుగుతుంది.

దొనక విజయ్ కుమార్
ప్రధానోపాధ్యాయులు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎమ్మార్ నగరం

జాతీయ విద్యా విధానం - సమస్యలు, ప్రత్యామ్నాయాలు

(2వ పేజీ తరువాయి)

కాదు.

డిటెన్షన్ పాలసీ : 6వ తరగతి నుంచే డిటెన్షన్ పాలసీని అమలు చేయాలని నూతన విద్యా విధానం-2020 ప్రతిపాదిస్తుంది. ప్రాథమిక పాఠశాలలను సరిగా నిర్వహించకపోవడం వలన 6వ తరగతితో బడుగు, బలహీన వర్గాల బాలలు పెద్దఎత్తున పరీక్షలు ఫెయిల్ అవుతారు. పాఠశాలల పరిస్థితులు మెరుగుపరచటానికి బదులు అవకాశాలు కల్పించినా, సామాజిక కారణాల వలన చాలామంది అందుకోలేరని నూతన విద్యా విధానం ప్రకటిస్తూ తన మనువాద కులతత్వాన్ని బయటపెట్టుకుంది. 6వ తరగతిలో అర్హత పరీక్షలు, సమర్థత (అప్టిట్యూడ్) పరీక్షలు పెట్టి తప్పిన వారిని కౌన్సిలింగ్ ఇప్పించి మరీ సాధారణ విద్య నుండి నైపుణ్య విద్యకు పంపాలని ఈ నూతన విద్యా విధానం సూచనప్రాయంగా ప్రతిపాదిస్తుంది. ఈ ఆలోచనను, ప్రతిపాదనలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. నాన్ డిటెన్షన్ విధానాన్ని 10వ తరగతి వరకు కొనసాగించాలి. 'విద్యార్థి పరీక్ష తప్పుడు, విద్యా వ్యవస్థే పరీక్ష తప్పుతుంది' అనే విషయాన్ని ముందుగా గుర్తించాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన వసతులు కల్పించి తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలి. ప్రతీ విద్యార్థి విజయం సాధించేటట్లు చేసే బాధ్యత ప్రభుత్వానిది, ఉపాధ్యాయులది అని విద్యా విధానకర్తలు గుర్తించాలి.

రెండు స్థాయిల విద్య : నూతన విద్యా విధానంలో ప్రతిపాదించబడిన 'పాఠశాలలో రెండు స్థాయిల విద్య' లెవెల్-ఎ, లెవెల్-బి అనే విధానాన్ని విడనాడాలి. 10వ తరగతి వరకు విద్యార్థులందరికీ ఒకే రకమైన విద్య అందించాలి. గణితం, ఆంగ్లం, విజ్ఞానశాస్త్రం అనే అధ్యయన విషయాలలో అఖిల భారత స్థాయిలో సిలబస్ రూపొందించే ఆలోచన విడనాడాలి. పాఠశాల సిలబస్ ఆయా రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలు నిర్ణయించుకునే స్వేచ్ఛ ఉండాలి. పాఠశాల పాఠ్యప్రణాళికను అఖిల భారత స్థాయిలో కేంద్రీకరించడం ఫెడరల్ సూత్రాలకు విరుద్ధమైనది.

రిజర్వేషన్లు : నూతన విద్యా విధానం-2020లో రిజర్వేషన్ల గురించి ఎటువంటి ప్రస్తావనా చేయలేదు. రిజర్వేషన్లు కొనసాగుతాయని విద్యావిధానం స్పష్టమైన ప్రకటన చేయాలి. అంతేకాక ప్రైవేటు విద్యా సంస్థలలో కూడా రిజర్వేషన్లు అమలుచేయాలి. ఇప్పుడు ఉన్న స్టైఫండ్లు, స్కాలర్‌షిప్పులు, ప్రభుత్వ విద్యా సంస్థలలో 'సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులకు రీయింబర్స్‌మెంట్ , వసతి సౌకర్యం కొనసాగుతాయని నూతన విద్యా విధానం ప్రకటించలేదు. ఈ రక్షణ, అనుకూల చర్యలు (అఫెర్‌మేటివ్ మెజర్స్) కొనసాగించడమే గాక విస్తరించాలి.

ఉన్నత విద్యావకాశాలు : నూతన విద్యా విధానం ఉన్నత విద్యావకాశాలు చాలా పరిమితంగా ఉన్నాయని (అందరూ 23.6 శాతం, ఎస్సీ : 18.5 శాతం, ఎస్టీ: 13.3 శాతం) అంగీకరిస్తూనే కొత్తగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు పెట్టేది లేదని ప్రకటిస్తుంది. 2021-22 నాటికి సంబంధిత వయోపరిమితితో నమోదు 30 శాతం చేయాలనే చాల తక్కువ స్థాయి లక్ష్యాన్ని నిర్దేశిస్తుంది. దీనిని కూడా దూరవిద్య ద్వారా సాధించాలని ప్రతిపాదించింది. ప్రభుత్వాల ఆర్థిక శక్తి పెరుగుతున్నకొద్దీ ఉన్నత విద్యావకాశాలు పెంచాలనే భారత రాజ్యాంగం 41 అధికరణం నిర్దేశాన్ని నూతన విద్యా విధానం-2020 పట్టించుకోలేదు. ప్రభుత్వం ఉన్నత విద్య విస్తరణ వ్యతిరేక ఆలోచనలు విరమించాలి. అవసరమైన కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాపించాలి. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయం స్థాపించాలి. జిల్లాలో ఉన్న ఉన్నత విద్యాసంస్థలన్నింటిని ఆ విశ్వవిద్యాలయ పరిధిలోనికి తీసుకురావాలి. విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలి. విశ్వవిద్యాలయాలకు పూర్తి స్వయం ప్రతిపత్తి కల్పించాలి. విశ్వవిద్యాలయాలు ప్రజలకు, విశ్వమేధావి వర్గానికి జవాబుదారిగా ఉండే విధానం తీసుకురావాలి.

అధికార కేంద్రీకరణ : నూతన విద్యా విధానం ప్రతిపాదించిన అఖిల భారత విద్యా సర్వీసు ఆలోచనలను విరమంచాలి. నియంత్రణలో ఉండే అటువంటి అధికారుల ద్వారా రాష్ట్రాల విద్యా వ్యవస్థలను పరిపాలించాలనే ఆలోచనలను విరమించాలి. రాష్ట్రాలకు ఫెడరల్ హక్కులు, విశ్వవిద్యాలయాలకు స్వయం ప్రతిపత్తి మౌలికమైన విషయాలు, వాటిని భగ్నం చేసే అన్ని ప్రయత్నాలూ విరమించాలి.

దూరవిద్య : నూతన విద్యా విధానం నైపుణ్య విద్యకు (స్కిల్ ఎడ్యుకేషన్) దూరవిద్య (డిస్టెన్స్ అండ్ ఓపెన్ ఎడ్యుకేషన్) కు అలాగే విద్యారంగంలో సమాచార సాంకేతికత (ఐసిటి) కు విపరీతమైన ప్రాధాన్యత ఇచ్చింది. ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి వృత్తి విద్యల గురించిగాని, పాలిటెక్నిక్ వంటి, ఒకేషనల్ కోర్సులు, ఐటిఐల గురించి గాని, వాటి విస్తరణ, అభివృద్ధి గురించి గాని, నూతన విద్యా విధానం గురించి గాని మాట్లాడలేదు. ఇటువంటి నియత విద్యా సంస్థలను నిర్లక్ష్యం చేసి అనియత పద్ధతులలో ఎటువంటి విలువలేని, ఎటువంటి ప్రమాణాలూ గీటురాయి లేని నైపుణ్య విద్య గురించి ఈ నూతన విద్యా విధానం పదేపదే నొక్కి వక్కాణించింది. ఈ నైపుణ్య విద్య వైపు బడుగు బలహీన వర్గాల వారిని పేదలను దారి మళ్లించడమే లక్ష్యమా అనిపిస్తుంది. ఈ నైపుణ్య విద్య ఆలోచనలను విరమించాలి. నియత వృత్తి విద్యలను పటిష్టపరచటం, విస్తరించడం, అవసరమైనన్ని వైవిధ్య కోర్సులను ప్రవేశపెట్టడం అవసరం. నూతన విద్యా విధానం ఒక వైపు ఫీజుల పెంపుదలను ప్రతిపాదిస్తుంది. రెండవ వైపు కొత్త కళాశాలలను, విశ్వవిద్యాలయాలను తెరిచేది లేదని చెబుతోంది. ఆపైన దూరవిద్యను పెద్ద ఎత్తున విస్తరించాలని ప్రతిపాదిస్తోంది. ఇవన్నీ పేదలకు, దళితులకు నష్టదాయకమైన ప్రతిపాదనలే. విద్య కొనుగోలు చేయగలిగే వారికే నియత విద్య, కొనుగోలు చేయలేని వారికి (సు)దూరవిద్య అనే ఆలోచన ఈ నూతన విద్యా విధానంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ప్రతిపాదలను వెనక్కి తీసుకోవాలి. విద్యార్థుల డిమాండ్ మేరకు ప్రభుత్వ రంగంలో కొత్తగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాపించి దూరవిద్య పద్ధతిని పరిమితంగానే ఉపయోగించాలి.

భాషా విషయం : నూతన విద్యా విధానం మాతృభాషా మాధ్యమం అన్నింటికంటే ఉన్నతమైనదని అంగీకరిస్తూనే ప్రజలు అడుగుతున్నారు కాబట్టి 6వ తరగతి నుంచి ఆంగ్ల మాధ్యమాన్నే అమలు జరపాలని ప్రతిపాదిస్తుంది. 5వ తరగతి వరకు కూడా ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కోరుకుంటే మాతృభాష లేదా ప్రాంతీయ భాషా మాధ్యమాలు అమలు చేయవచ్చని 'ఉదారంగా' వెసులుబాటు కల్పించింది.

పార్లమెంటులో తీర్మానం చేసి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటిలో మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని చట్టం చేస్తే ఎవరూ ఆంగ్ల మాధ్యమాన్ని అడగరు. ఆంగ్లాన్ని 1వ తరగతి నుంచే సమర్థవంతంగా బోధిస్తే ఆంగ్ల మాధ్యమంలో చదివిన దానికంటే ఆంగ్లం బాగా వస్తుంది. ప్రభుత్వం ముందుగా ఆంగ్ల భాష బానిసత్వం నుంచి బయటపడాలి. అలాగే ఈ నూతన విద్యా విధానం సంస్కృతం అన్ని భాషల అభివృద్ధికి సహాయం చేసిందని ప్రకటిస్తుంది. ఇది చరిత్ర విరుద్ధమైన విషయం. సంస్కృతం ఆధిపత్యం కాలంలో ప్రజల భాషలు అణగారిపోయాయి అన్నది వాస్తవం. ఈ నూతన విద్యా విధానం ఇటు ఆంగ్లాన్ని అటు సంస్కృతాన్ని ముందుకు తీసుకువచ్చి ప్రజల భాషలకు గోరీ కడుతుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి. మాతృభాషా మాధ్యమాన్ని అత్యున్నత స్థాయి వరకు అమలు చేయాలి. ఆంగ్లాన్ని సమర్థవంతంగా బోధించాలి. సంస్కృతాన్ని విశ్వవిద్యాలయ పరిధిలో పరిశోధన ప్రయోజనాల కోసం కొనసాగించాలి.

వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

బాలికల పాఠశాల వెనుక బడ్డ విద్యార్థినుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం. పాఠశాలలో వెనుకబడ్డ విద్యార్థినులపై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు తీసుకురావడానికి కృషి చేస్తున్నాం. పాఠశాలలో 347 మంది విద్యార్థినులుండగా 79 మంది 10వ తరగతి విద్యార్థినులున్నారు. నవంబర్ నెలాఖరుకు సిలబస్ పూర్తి చేసి డిసెంబర్ నుంచి రివిజన్ చేయిస్తాం. పిల్లలను దగ్గరుండి స్టడీ అవర్స్‌లో చదివిస్తున్నాం. విద్యార్థినులను ఎ, బి, సి గ్రూపులుగా విభజించి వారిని ముందుకు తీసుకు వస్తున్నాం. వచ్చే ఏడాది శత శాతం ఉత్తీర్ణకు కృషి చేస్తున్నాం.

జి. శారద, హెచ్‌ఎం, జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల నెల్లిమర్ల

ఉత్తమ ఫలితాలు సాధిస్తాం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

గత సంవత్సరం పదో తరగతి పరీక్షలో వచ్చిన ఫలితాలను అదిగమించి ముందుకు వెళతాం. 24-25లో పదో తరగతి పరీక్షల్లో 92 శాతం ఉత్తీర్ణత సాధించాం. దాన్ని అదిగమించి ఈ ఏడాది శత శాతం సాధిస్తాం. పాఠశాలలో 119 మంది విద్యార్థులకు గాను 23 మంది పదో తరగతి చదువుతున్నారు. వారి మీద ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన సిలబస్ పూర్తి చేసి రివిజన్ వర్క్ పూర్తి చేసి పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. ముఖ్యంగా పాఠశాలలో ఆట స్థలం లేదు. తరగతి గదులకు కిటికీలు కూడా లేవు, పిల్లలు మరుగుదొడ్లు కోసం బయటకు వెళ్లే పరిస్థితి ఉంది. విద్యార్థులకు లేబోరేటరీ అవసరం. వాటిని నిర్మిస్తే ఉపయోగం ఉంటుంది. వసతులు కల్పిస్తే మంచి ఫలితాలు సాధిస్తాం.

వి. వేణుగోపాలరావు, హెచ్‌ఎం, ఉన్నత పాఠశాల, కొండగుంపాం

రోల్‌మోడల్ గురువే..

ప్రజాశక్తి- గంట్యాడ

పిల్లల ఎదుగుదలలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర. జ్ఞానాన్ని అందించడమే కాకుండా మంచి వ్యక్తిత్వానికి, నైపుణ్యాలకు పునాది వేస్తుంటారు. విద్యార్థులకు రోల్ మోడల్‌గా వ్యవహరిస్తూ, వారి సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తారు. విద్యార్థుల అభ్యసన ప్రక్రియను సులభతరం చేయడం, వారికి జ్ఞానాన్ని అందించడం, వారి వ్యక్తిగత, సామాజిక ఎదుగుదలకు తోడ్పడటం ఉపాధ్యాయుల బాధ్యత. పిల్లల వ్యక్తిగత సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడంలో సహాయ పడతారు. తద్వారా పిల్లలు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణంలో నేర్చుకుంటారు.

- పి.శిరీషా, ఉపాధ్యాయులు, ఎంపిపి పాఠశాల, కరకవలస, గంట్యాడ మండలం

శత శాతం ఉత్తీర్ణత సాధిస్తాం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

పాఠశాల నుంచి పదో తరగతిలో ఎంత మంది పరీక్షలు రాస్తే అంత మందీ ఉత్తర్ణత సాధించేలా కృషి చేస్తున్నాం. శతశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. మా పాఠశాల నుంచి 24-25లో పదో తరగతిలో 98 శాతం ఉత్తీర్ణత సాధించాం. ఈ ఏడాది శత శాతం ఉత్తీర్ణత సాధిస్తాం. పాఠశాలలో 191 మంది విద్యార్థులుండగా ఈ ఏడాది పదో తరగతికి 54 మంది సిద్ధపడుతున్నారు. నవంబర్ నెలాఖరుకు సిలబస్ పూర్తి చేసి డిసెంబర్ నుంచి రివిజన్ వర్క్ మొదలు పెడతాం. పాఠశాలలో నాడు నేడు కింద 5 తరగతి గదులు అసంపూర్తిగా నిర్మాణం దశలో ఉన్నాయి. వాటిలో లేబోరేటరీ కూడా ఉంది. వాటిని పూర్తి చేస్తే ఇబ్బందులు ఉండవు, పాఠశాల వెనుక వైపు ప్రహరీ లేదు, అదనంగా మరుగుదొడ్లు అవసరం ఉంది. వసతులు కల్పిస్తే మెరుగైన ఫలితాలు అందిస్తాం.

సుసర్ల కామేశ్వరి, హెచ్‌ఎం జెడ్‌పి స్కూల్ జరజాపుపేట

సౌకర్యాలు కల్పిస్తే మెరుగైన ఫలితాలు

ప్రజాశకి - నెల్లిమర్ల

సారిపల్లి ఉన్నత పాఠశాలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తాం. ముఖ్యంగా పాఠశాలకు మరుగుదొడ్లు కొరత ఉంది. విద్యార్థులు ఇబ్బదులు పడుతున్నారు. పాఠశాలలో 177 మందికి గాను 46 మంది పదో తరగతి విద్యార్థులున్నారు. పదో తరగతిలో 2024-25లో 94 శాతం ఉత్తీర్ణత సాధించాం. వచ్చే ఏడాది శత శాతం సాధించేందుకు కృషి చేస్తున్నాం.

పి. పద్మాదేవి, హెచ్‌ఎం, ఉన్నత పాఠశాల, సారిపల్లి.

అంకితభావంతో పనిచేయాలి

ప్రజాశక్తి- పార్వతీపురం టౌన్

ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పని చేసినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుంది. మా పాఠశాలలో ఉపాధ్యాయులంతా సమిష్టి కృషితో ఉత్తమ బోధనలు అందిస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 66 మందికి 55 మంది ఉత్తీర్ణులవ్వగా, బి.అంజలి 583 మార్కులు, కె.విజయ్ భాస్కర్ 577 మార్పులను సాధించి ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. 11 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. పేరెంట్స్ మీటింగులు ఏర్పాటు చేసి ఇంటి వద్ద విద్యార్థులను చదివించేలా అవగాహన పరుస్తున్నాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో ఉపాధ్యాయులు అంకితభావంతో సమయపాలన పాటించి బోధనలు అందిస్తున్నారు.

ఐ.గౌరి, ప్రధానోపాధ్యాయులు, జెడ్‌పి హైస్కూల్, పెద్దబొండపల్లి.

గురువు స్థానం ప్రత్యేకమైనది

ప్రజాశక్తి-విజయనగరం

విద్యార్థి జీవితంలో గురువు స్థానం ప్రత్యేకమైనది. విద్యార్థులకు తల్లిదండ్రుల తరువాత ఎక్కువగా చూసుకునేది గురువే. అలాంటి టీచర్ ఒక మంచి ఉపాధ్యాయుడిగా మారడానికి పలు లక్షణాలు దోహదం చేస్తాయి. మంచి ఉపాధ్యాయుడిని తయారు చేసే జాబితాలో అగ్రస్థానంలో కమ్యూనికేషన్ స్కిల్ ఉంటుంది. విద్యార్థి, టీచర్ మధ్య కమ్యూనికేషన్ ఎంత బాగా ఉంటే వారి బంధం అంత బాగా ఉంటుంది. ఉపాధ్యాయులకు లిజనింగ్ స్కిల్స్ కూడా అవసరం. ఉపాధ్యాయులను అర్థం చేసుకునేందుకు, మంచి ఉపాధ్యాయుడిగా ఉండేందుకు లిజనింగ్ స్కిల్స్ కీలకం. స్నేహ పూర్వక వైఖరి కలిగి ఉండటం మంచి గురువు అత్యంత ముఖ్యమైన లక్షణం. బోధనా ప్రపంచంలో సహనం అనేది ఉపాధ్యాయుడికి అవసరం. ఉపాధ్యాయులు తప్పనిసరిగా మంచి నిర్వాహకులుగా ఉండాలి. వ్యవస్థీకృతం కావడం మంచి ఉపాధ్యాయుడిగా ఉండేందుకు దోహదపడుతుంది. విద్యార్థులతో స్నేహ పూర్వక వాతావరణం కూడా ఉండాలి. విద్యార్థుల పట్ల గౌరవ ప్రదమైన వైఖరి కూడా ఉపాధ్యాయుల ప్రతిష్టను పెంచుతుంది.

- చుక్కల పైడితల్లి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయుల్లో నైతికత పెరగాలి

ప్రజాశక్తి-గంట్యాడ

ప్రస్తుతం మారుతున్న పరిస్థితులను బట్టి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసుకుని వెళ్లాలి. ఏర్పాటు చేసుకున్న వ్యవస్థను నిలబెట్టుకోవాలి. పిల్లలు తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు మాట్లాడి విద్యాభివృద్ధి కోసం ప్రయత్నం చేయాలి. పేద పిల్లలను దృష్టిలో పెట్టుకొని మంచి విద్యను అందించడానికి ప్రతి ఉపాధ్యాయుడు ప్రయత్నించాలి. విద్యకు సంబంధించిన విషయాలు కాకుండా, పై బాధ్యతలు ఎక్కువగా ఉన్నాయి. పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ప్రతి ఉపాధ్యాయుడూ కృషి చేయాలి. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తేవాలి. ఉపాధ్యాయుల్లో ప్రతిఒక్కరిలోనూ వృత్తిపరమైన అంకితభావం పెరగాలి.

- ఎం.వెంకటరమణ, ఉపాధ్యాయులు, ఎంపి యుపి పాఠశాల, పెదమధుపాడ, గంట్యాడ మండలం

దేశాభివృద్ధిలో గురువే కీలకం

ప్రజాశక్తి - కొత్తవలస

ప్రతి రంగంలోనూ అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. ఆ రంగాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు గురువే ప్రధాన కీలకం. ఒక శాస్త్రవేత్తను తయారు చేయాలన్నా, ఒక గొప్ప రాజకీయ నాయకుడు తయారు కావాలన్నా, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఇంజినీర్ అవ్వాలన్నా, వ్యవసాయ శాస్త్రవేత్త కావాలన్నా వీటన్నింటికీ ప్రధాన కారకుడు గురువే. గురువు లేకపోతే దేశం అధోగతి పాలవుతుంది. గురువు లేని విద్య నిరుపయోగం. అందుకే ప్రతిఒక్కరూ అన్ని రంగాల్లోనూ ఆయా గురువులను గౌరవించి, వారి పట్ల ప్రత్యేక కృతజ్ఞతా భావంతో మెలగాలి.

- జి.వి.నాయుడు, ఉపాధ్యాయులు, ఎంపియుపి పాఠశాల, వీరభద్రాపురం, కొత్తవలస మండలం





ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

బాల బాలికలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ
రేపటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయినీ
ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు

ఎం.వెంకటరమణ
ప్రధానోపాధ్యాయులు, MPUP School,
మధుపాడు, గంట్యాడ మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

పి.శిరిషా, SGT, MPPS
కరకవలస, గంట్యాడ మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

HAPPY TEACHERS DAY

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
కొండపాలెం, గరివిడి మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

పి.సత్యారావు
ప్రధానోపాధ్యాయులు

నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

ఎస్.మహేష్
డిప్యూటీ వార్డెన్

ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల
తాటిపూడి, గంట్యాడ మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు

డా॥ పి.స్వప్న హైందవి MA, Phd
ప్రిన్సిపాల్

HAPPY TEACHER'S DAY

అధ్యాపకులు మరియు ఉపాధ్యాయులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల - రాజాం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

టి.పద్మలత
ప్రిన్సిపాల్

ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
ఎపి మోడల్ స్కూల్,
సతివాడ, నెల్లిమర్ల మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

పొట్నూరు శివాజీ
ప్రధానోపాధ్యాయులు,
మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
కాపు శంబాం, గరివిడి మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

నేటి బాలలను... భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

పొట్నూరు సురేష్ నాయుడు
ప్రధానోపాధ్యాయులు, ZPHS
పెదవేమలి, గంట్యాడ మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

Happy Teacher's Day

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ హైస్కూల్
పొగిరి, రాజాం మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

GEETHANJALI
High School
Kothagraharam,
Vizianagaram,
Cell: 8074091993

GEETHANJALI
English Medium High School
Near Gurudwara Back Side,
Pavani Nagar, Vizianagaram,
Cell: 8142044933, 9849539933

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

HAPPY Teacher's DAY

అలమండ ఝాన్సీ
ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
ZPH స్కూల్ - గంట్యాడ

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

Happy Teacher's Day

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది

శ్రీకృష్ణ హైస్కూల్

EXCELLENCE IS OUR MOTTO

ఆర్‌టిసి కాంప్లెక్స్ వెనుక, గణేష్ నగర్, బెలగాం, పార్వతీపురం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

ఎర్ర అప్పలనాయుడు
ప్రధానోపాధ్యాయులు

HAPPY Teacher's DAY

ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
కె.పి.యం. హైస్కూల్ - కొత్తవలస, పార్వతీపురం